VELTHURU TELUGU DAILAY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
ఆదివారం 12.04.2026
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH
సంపుటి: 07 సంచిక: 300
పేజీలు: 12 వెల: రూ. 5/
Velthuru Newspaper

## నేడే ఇంటర్ ఫలితాలు




2



## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కేటీఆర్

2



## నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ ఫిర్యాదు

2

# జిసిసిల గమ్యస్థానంగా హైదరాబాద్

తెలంగాణలో రోడ్ నెట్వర్క్ గణనీయంగా అభివృద్ధి చేస్తున్నాం మంత్రి కోమటి రెడ్డి



- జీసీసీలకు హైదరాబాద్ హబ్
- హైదరాబాద్ వైపు గ్లోబల్ కంపెనీలు
- జీసీసీలకు తెలంగాణ ఆకర్షణ
- హైదరాబాద్‌కు ఐటీ సంస్థల వలస
- మెట్రో నగరాలపై హైదరాబాద్ ఆధిక్యం
- మౌలిక సదుపాయాలతో పెట్టుబడుల ఆకర్షణ
- రోడ్ల విస్తరణకు భారీ ప్రణాళికలు
- ఆర్ఆర్ఆర్–రేడియల్ రోడ్ల అభివృద్ధి
- డబుల్ డెక్కర్ రోడ్లకు శ్రీకారం

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:** ప్రపంచంలోని దిగ్గజ ఫైనాన్స్ సంస్థలన్నీ తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల (GCC) ఏర్పాటుకు హైదరాబాద్ నగరాన్ని గమ్యస్థానంగా ఎంచుకున్నాయని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నైపుణ్యాలతో కూడిన టేలెంట్ పూల్, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ సమస్య లేని రోడ్లు, అందుబాటులో ఉండే అద్దెలు ప్రముఖ కంపెనీలని ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. న్యూయార్స్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే పికో టెక్నాలజి (PICO Technology) సంస్థప్రతినిధులు శనివారం నాడు బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఫైనాన్సియల్ మార్కెట్‌కు సంబంధించిన సేవలు అందించే పికో టెక్నోలజీ సంస్థ పికో టెక్నాలజీ ఇండియా అనే అనుబంధ కంపెనీ ద్వారా ఇక్కడ జిసిసి ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ సంసర్భంగా శ్రీధర్ బాబు వారికి ఇక్కడి అవకాశాలు, మౌలిక వసతుల గురించి వివరించారు. రానున్న 510 సంవత్సరాలు, తర్వాత 20 సంవత్సరాల అవసరాలకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బెంగళూరు, ముంబాయి నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆఫీసు స్థలాల ఆక్యుపెన్సీ 73 శాతం ఉందని చెప్పారు. ముంబాయిలో ..మిగతా 2లో



## అణిచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్ పూలే

- బలహీనవర్గాల కొండంత ధైర్యం
- బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిన నాయకుడు
- మహిళల చదువు కోసం నిరంతరం తపనపడ్డ మహనీయుడు
- పూలె స్ఫూర్తికి భిన్నంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం
- అక్షరాస్యతలో జాతీయ సగటుకంటే దిగువలో తెలంగాణ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2



## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

2

**నాందేడ్ మహారాష్ట్ర వెలుతురు ఏప్రిల్ 11:** నాందేడ్ నగరంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు హర్కార వేణుగోపాల్ రావు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాందేడ్ నగర, ఉత్తర మరియు దక్షిణ అధ్యక్షులు మరియు పలువురు సీనియర్ నాయకులు హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే గారి సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం పూలే గారు చేసిన కృషిని నాయకులు కొనియాడారు.

## లక్నోలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

- ఓబీసీ హక్కులపై కాంగ్రెస్ స్వరం
- సామాజిక న్యాయంపై కాంగ్రెస్ సదస్సు
- పొన్నం ప్రభాకర్‌కు సత్కారం
- కుల గణనపై జాతీయ చర్చ
- ఓబీసీ మహిళా రిజర్వేషన్ల డిమాండ్
- తెలంగాణ మోడల్‌కు ప్రశంసలు
- దేశవ్యాప్తంగా కుల గణన డిమాండ్
- కాంగ్రెస్ ఓబీసీ సెల్ బలోపేతం
- సామాజిక న్యాయం అజెండాగా కాంగ్రెస్
- పూలే ఆశయాలకు నివాళి
- ఓబీసీ హక్కుల కోసం పోరాటం
- లక్నోలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన
- బడుగు వర్గాల అభివృద్ధిపై చర్చ




**ఉత్తర్ ప్రదేశ్ వెలుతురు ఏప్రిల్ 11:** లక్నోలోని ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు.మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే 200 వ జయంతి సందర్భంగా లక్నోలో ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లోపూలే చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణలో ..మిగతా 3లో

## పోలీసులకు తెలంగాణ డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్..

- హోంగార్డ్స్ నుంచి ఐపీఎస్‌ల వరకు కఠిన ఆదేశాలు...
- యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవు.

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:** ఒంటిపై ఖాకీ డ్రెస్ ఉన్నప్పుడు.. మనసులో అవినీతి ఆలోచనకు చోటు ఉండకూడదు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే అక్రమ సంపాదనకు అలవాటు పడితే, వ్యవస్థకు అంతకంటే చేటు మరొకటి లేదు. బాధ్యత మరవకండి..! దారి తప్పకండి..! కొరడాతో ఏసీబీ సిద్ధంగా ఉంది అంటూ... డిపార్ట్‌మెంట్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు పోలీస్ బాస్ శివధర్ రెడ్డి. ..మిగతా 2లో





## హైటెక్ సిటీలో మరో రవీంద్ర భారతి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:** హైదరాబాద్ నగరంలో ఉన్న రవీంద్రభారతి తరహాలో హైటెక్ సిటీ ప్రాంతంలో మరో సాంస్కృతిక కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. సుమారు రూ.23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ కేంద్రం నిర్మాణ పనులను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐటీ కారిడార్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంత కళాకారులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా మాదాపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (సీసీఆర్‌టీ) ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక కల్చరల్ సెంటర్‌ను నిర్మిస్తోందని చెప్పారు. తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించామని అన్నారు. ఇప్పటికే 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యాయి.. డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేయించి.. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామన్నారు.



2

## రవీంద్రభారతిలో పూలే జయంతి వేడుకలు

- పూలే 199వ జయంతి ఘనంగా
- పూలేకు ఘన నివాళులు
- సమానత్వానికి పూలే స్ఫూర్తి
- సామాజిక న్యాయానికి పూలే మార్గం
- విద్యతోనే మార్పు: మంత్రి
- యువతకు పూలే ఆదర్శం
- పూలే ఆశయాలకు కట్టుబాటు
- బడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యం
- విద్యా హక్కులపై దృష్టి
- సమాన సమాజ నిర్మాణ పిలుపు
- పూలే సేవల స్మరణ
- తెలంగాణలో సంక్షేమ పథకాలు
- పూలే మార్గంలో ప్రభుత్వం
- సామాజిక మార్పుకు పిలుపు
- యువత ముందుకు రావాలి

## తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతది!: సీతక్క

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:** అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందన్న దుష్ప్రచారాన్ని మంత్రి సీతక్క ఖండించారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతదని హెచ్చరించారు. ములుగులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు రూ.11,650కు ఫోన్లు కొంటే.. రూ.14వేలు అని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం పునర్నిర్మాణం పనుల్లో అవినీతికి తావులేదన్న సీతక్క.. ఆధారాలు ఉంటే చూపాలని సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలన్నారు.



## అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు

- అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు
- మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం
- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



## మంత్రి సీతక్కపై బురదజల్లితే చూస్తూ ఊరుకోం..

- ఆధారాలుంటే న్యాయపరంగా పోరాడండి..
- సీతక్క వ్యక్తిత్వంపై దాడి సరికాదు..
- నోటికొచ్చినట్లు కారుకూతలు కూస్తే ఖబడ్దార్..
- క్రిశాంక్‌కు ఇందిరాశోభన్ స్ట్రాంగ్ వార్నింగ్..



2

## జిసిసిల గమ్యస్థానంగా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణలో రోడ్ నెట్వర్క్ గణనీయంగా అభివృద్ధి చేస్తున్నాం మంత్రి కోమటి రెడ్డి
అది 52 శాతం మాత్రమేనని తెలిపారు. బెంగళూరు, ముంబాయి మెట్రో నగరాల్లో ట్రాఫిక్, వాయు కాలుష్యం ప్రధాన సమస్యలుగా మారినందున ఐటి సంస్థలు, జిసిసిలు హైదరాబాద్ కు తరలి వస్తున్నాయని తెలిపారు.

**రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

ఇప్పుడున్న నెహ్రూ రింగ్ రోడ్డుకు 30 కిలో వెలుపల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దానికి అనుబంధంగా రేడియల్ రోడ్లు ఏర్పాటవుతున్నాయిని వివరించారు. రింగ్ రోడ్ల పక్కన రైలు మార్గాన్ని కూడా ఏర్పాటు చేసి రవాణా సదుపాయాలను ప్రపంచంలోని పెద్ద నగరాలను తలదన్నేలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హయత్ నగర్ ఎల్బీనగర్ ల మధ్య డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మిస్తున్నట్టు వివరించారు. కింది రోడ్డు స్థానిక ట్రాఫిక్ అవసరాలకు వినియోగిస్తామని పైన ఉండే రెండు అందు అంతస్థుల రోడ్లు నగరం నుంచి వెలుపలకు, లోపలకి వచ్చే వాహనాల కోసం ప్రత్యేకిస్తామని చెప్పారు. నాగపూర్ తర్వాత డబుల్ డెక్కరో రోడ్లు నిర్మిస్తున్న నగరం ఇదేనని అన్నారు. రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. సమావేశంలో పికో టెక్నాలజి వ్యవస్థాపక సిఇఓ జారొడ్ యుస్టర్ (Jarrod Yuster), పికో ఇండియా సిఇఓ హరి కోదండరామన్, డైరెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు,

## నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)
తనపై ఆరోపణలు చేసిన న్యాయవాది సుభా సింగబోస్‌పై సినీ గాయకురాలు మంగ్లీ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూ.150 కోట్ల మేర మోసం చేశారంటూ తనపై అతను తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో పరిచయం చేసుకున్న వ్యక్తి తనను బెదిరించాడని వెల్లడించారు. "అతడు అమర్యాదగా బెదిరించే ధోరణిలో మాట్లాడారు. తనను కలవాలని ఒత్తిడి చేశారు. నిరాకరిస్తే అప్రతిష్ఠ పాలుచేస్తానని బెదిరించారు. మరో వ్యక్తితో కలిసి అవమానకర వ్యాఖ్యలు చేశారు. నాకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియో చూపించి బెదిరించారు. సుభా సింగబోష్ తీరుపై నా కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు" అని మంగ్లీ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: కేటీఆర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:
రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పాలన అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని ఎంత వరకు అమలు చేసిందని ప్రశ్నించారు. "సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి ఎన్నిసార్లు వెళ్లారో.. ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు. యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఊరించి.. గద్దెనెక్కి గడిచిన రెండున్నరేళ్లలో 11వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. స్కూటీలు, నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మహిళలను కూడా మోసం చేశారు. రెండు నెలల పింఛను ఇవ్వకుండా వృద్ధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించింది. గడిచిన 28 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

## రవీంద్రభారతిలో పూలే జయంతి వేడుకలు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:
రవీంద్రభారతిలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వాకిటి శ్రీహరి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, బీసీ సంఘాల నేతలు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. పూలే మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంస్కర్త అని మంత్రి పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం, విద్యా వ్యాప్తి, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి వెల్లడించారు. యువత పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గారి సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. 200 సంవత్సరాల క్రిత బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలేను నేడు ఆదర్శంగా తీసుకోవడం గొప్ప విషయం. చదువు ఒక్కటే మన తలరాతలను మార్చగలదని పూలే విశ్వసించారు. పూలే ఆశయ సాధనలో మనమంతా ముందుకు కదలాలి. విద్య కోసం ఇంటిగ్రెటేడ్ స్కూళ్లను నిర్మిస్తున్నాం. ఇంకా వెనుకబడిన వర్గాలను అవమానించే విధానం పోవాలనే ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో దుర్యోధన పాత్ర వేశాను. కులంను కూకటివేళ్లతో పీకివేయాలని సందేశం ఇస్తున్నాను. పూలే తీసుకువచ్చిన సంస్కరణలే నేడు విద్యావ్యాప్తికి దోహదపడుతున్నాయి. మహనీయుల జీవితాలను చదుకుంటే భవిష్యత్‌లో ఎలా బతకవచ్చో తెలుస్తుంది. నేటి యువత మహనీయుల ఆశయాల సాధన లక్ష్యంగా ముందుకుసాగాలని పిలుపునిస్తున్నా. రవీంద్రభారతిలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వాకిటి శ్రీహరి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, బీసీ సంఘాల నేతలు



# అణిచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్ పూలే

- బలహీనవర్గాల కొండంత ధైర్యం
- బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిన నాయకుడు
- మహిళల చదువు కోసం నిరంతరం తపనపడ్డ మహనీయుడు
- పూలె స్ఫూర్తికి భిన్నంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం
- అక్షరాస్యతలో జాతీయ సగటుకంటే దిగువలో తెలంగాణ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:




అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.... బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతిరావు పూలె. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా క్రుషి చేసిన మహనీయుడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు. దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు జ్యోతిబా పూలె. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలెను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుంది. సతీమణి సావిత్రీబాయి పూలెతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావుపూలె. స్వాతంత్ర్యంరాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు చేసిన క్రుషి చిరస్మరణీయం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలె ఆశయాలకు, స్ఫూర్తిగా భిన్నంగా పాలన కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉంది. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఏళ్ల తరబడి ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమైతున్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా లేకుండా చేస్తోంది. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

# అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు

- మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం
- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వెలుతురు ఏదులాపురం మున్సిపాలిటీ ఏప్రిల్ 11:



ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

**రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం**

వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం..**

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.

**లబ్ధిదారులకు బాసట**

ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నేడే ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:
తెలంగాణలో మీసేవ సేవలు ఇప్పుడు వాట్సాప్ ద్వారా మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం దాదాపు 580 ప్రభుత్వ సేవలను ప్రజలు తమ మొబైల్‌లోనే పొందే అవకాశం కల్పించారు. ఇది డిజిటల్ సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇది మరింత శుభవార్తగా నిలిచింది. ఏప్రిల్ 12, 2026 నుండి విద్యార్థులు తమ ఇంటర్ పరీక్ష ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇకపై వెబ్‌సైట్‌లలో లాగిన్ అవ్వాల్సిన అవసరం లేకుండా, మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా ఫలితాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు 8096958096 నంబర్‌ను "MeeSeva Telangana"గా సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో "Hi" అని పంపితే చాట్‌బాట్ ప్రారంభమవుతుంది. తర్వాత "BIE Exam Result" ఎంపిక చేసి, తమ రోల్ నంబర్, సంవత్సరం మరియు స్ట్రీమ్ వివరాలు నమోదు చేస్తే వెంటనే ఫలితాలు వాట్సాప్‌లో అందుతాయి.

# మంత్రి సీతక్కపై బురదజల్లితే చూస్తూ ఊరుకోం..

- ఆధారాలుంటే న్యాయపరంగా పోరాడండి..
- సీతక్క వ్యక్తిత్వంపై దాడి సరికాదు..
- నోటికొచ్చినట్లు కారుకూతలు కూస్తే ఖబడ్దార్..
- క్రిశాంక్‌కు ఇందిరాశోభన్ స్ట్రాంగ్ వార్నింగ్..

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:



మంత్రి సీతక్కపై ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యారోపణలను కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ తీవ్రంగా ఖండించారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే సోషల్ మీడియా వేదికగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల టెండర్ల వ్యవహారంపై ఆమె గణాంకాలతో సహా మీడియాకు వివరించారు.

**అబద్ధాల పుట్ట..క్రిశాంక్ ఆరోపణలు**

బీఆర్ఎస్ నాయకుడు క్రిశాంక్ గత నెల రోజులుగా పొంతన లేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇందిరాశోభన్ ధ్వజమెత్తారు. గత నెలలో రూ.8 కోట్ల కుంభకోణం అన్న క్రిశాంక్, నిన్నటి ఇంటర్వ్యూలో రూ.30 కోట్లు అనడం, నెల తిరక్క ముందే ఆయన మాటల్లోనే పొంతన లేకపోవడం విడ్డూరమన్నారు. ఫోన్ల ధరల విషయంలో కూడా ఆయనకు స్పష్టత లేదని, సత్యదూరమైన విషయాలను ప్రచారం చేస్తూ గడీల దొరల మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. మొదట ఒక్కో ఫోన్‌ను ప్రభుత్వం రూ.11,999 కొనుగోలు చేసిందంటూ.. గత నెలలో తన ఎక్స్ అధికారిక ఖాతాలో పోస్టు చేసిన క్రిశాంక్, నిన్న ఓ షాపుకి వెళ్లి రూ.8,249 రూపాయలకే ఫోన్ కొనుగోలు చేశానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అంతేకాదు.. అసలు టెండర్ విలువే రూ.44 కోట్లు అయితే, రూ.54 కోట్లు అంటూ పదేపదే అసత్యారోపణలు చేయడం, క్రిశాంక్ అబద్ధాల కోరు తనానికి నిదర్శనమన్నారు.

**టెండర్ల ప్రక్రియ అత్యంత పారదర్శకం**

కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పోషణ్ అభియాన్' కింద మొత్తం 38,130 మొబైల్ ఫోన్ల కొనుగోలుకు నవంబర్ 2025లో టెండర్లు పిలిచారని ఇందిరాశోభన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పోర్టల్ 'GeM' (Government eMarketplace) ద్వారా ఐదుగురు నిపుణుల సమక్షంలో గ్లోబల్ టెండర్ నిర్వహించారన్నారు. కేంద్రం నిర్దేశించిన ధర రూ.11,800 కాగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం రూ.11,650లకే ఫోన్లను కొనుగోలు చేసింది. ఇందులో ఫోన్ మాత్రమే కాకుండా.. పవర్ అడాప్టర్, యూఎస్‌బీ కేబుల్, ఇంటర్‌ఫేస్, డస్ట్ ప్రూఫ్ పౌచ్, మొబైల్ కేస్, స్క్రీన్ ప్రొటెక్టర్‌తో సహా రెండేళ్ల పాటు 'మొబైల్ డివైస్ మేనేజ్‌మెంట్' అప్లికేషన్ వంటి ఆరు రకాల అదనపు సేవలు ఉన్నాయని తెలిపారు. అటు.. ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, కర్ణాటకల కంటే కూడా తక్కువ ధరకే కాంగ్రెస్ సర్కార్ ఫోన్లను కొనుగోలు చేసిందని డేటాతో సహా ఇందిరాశోభన్ వివరించారు.

**సీతక్క వ్యక్తిత్వంపై దాడి సరికాదు**

అడవి నుంచి అసెంబ్లీకి వచ్చి, సామాన్య ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకురాలు మంత్రి సీతక్కని, అలాంటి ఆమెపై బురదజల్లే రాజకీయాలు చేయడం సరికాదన్నారు ఇందిరాశోభన్. సీతక్కకు హైదరాబాద్‌లో సొంత ఇల్లు కూడా లేదని, ఎంతో నిజాయితీగా పని చేస్తున్న అలాంటి నాయకురాలిపై అవినీతి ముద్ర వేయాలని చూడటం దుర్మార్గమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. కేసీఆర్‌ను గడీల నుంచి ఫామ్ హౌస్‌లకు పరిమితం చేసిందన్న కోపంతో బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఇందిరా శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**న్యాయపరమైన చర్యలు తప్పవు**

మంత్రి సీతక్కపై ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా ట్రోలింగ్ చేస్తే చూస్తూ ఊరుకోమని ఇందిరాశోభన్ హెచ్చరించారు. క్రిశాంక్‌తో పాటు కేటీఆర్‌కు కూడా త్వరలోనే నోటీసులు అందుతాయన్నారు. మీ వద్ద నిజంగా ఆధారాలు ఉంటే న్యాయపరంగా పోరాడాలని లేదా కేంద్రానికి ఫిర్యాదు చేయాలి కానీ, ఒక ఆదివాసీ బిడ్డ కన్నీళ్లకు కారణం కావద్దని హితవు పలికారు. మహిళల శాపం తగిలితే బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని అని ఇందిరాశోభన్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## పోలీసులకు తెలంగాణ డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్..

- హోంగార్డ్స్ నుంచి ఐపీఎస్‌ల వరకు కఠిన ఆదేశాలు...
- యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవు..

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:
యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవు..! ఒంటిపై ఖాకీ డ్రెస్ ఉన్నప్పుడు.. మనసులో అవినీతి ఆలోచనకు చోటు ఉండకూడదు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే అక్రమ సంపాదనకు అలవాటు పడితే, వ్యవస్థకు అంతకంటే చేటు మరొకటి లేదు. బాధ్యత మరవకండి..! దారి తప్పకండి..! కొరడాతో ఏసీబీ సిద్ధంగా ఉంది అంటూ... డిపార్ట్‌మెంట్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు పోలీస్ బాస్ శివధర్ రెడ్డి. ఈ మధ్య వరుస దాడుల్లో పోలీసు సిబ్బంది ఏసీబీ కి పట్టుబడుతున్నారు. ఈ ఘటనలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను మంటగలిపేలా ఉండటంతో డీజీపీ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అక్రమ సంపాదనకు అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. హోమ్ గార్డ్ నుండి ఐపీఎస్ వరకు అందరూ బాధ్యతతో పని చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. నిజాయితీతో విధులు నిర్వహించాలని గానీ.. దారితప్పి లంచం తీసుకుంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్.. ఇదే పోలీసుల లక్ష్యమంటూ సిబ్బందికి గుర్తుచేశారు.



# దారిచూపిన దర్శనికుడు పూలే

*** సర్పంచ్ రజిత పరశురామ్**

సిద్దిపేట, వెలుతురు ఏప్రిల్ 11:

జగదేవపూర్ సమాజంలో సగభాగమైన స్త్రీలు అభివృద్ధి చెందకపోతే దేశానికి పురోగతి అసాధ్యమని విశ్వసించిన జ్యోతిరావ్ పూలే నాడే మహిళా విద్యకు తొలి జ్యోతి వెలిగించారని సర్పంచ్ రజిత పరశురామ్ అన్నారు . మహాత్మ జ్యోతి బాపూలే నూట తొంబై తొమ్మిది జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సతీమణి సావిత్రి బాయి పూలేని పాఠశాలకు పంపి సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనాథ శిశువులకు ఆశ్రయం కల్పించి, వితంతువుల పునర్వివాహానికి మద్దతుగా , బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నేటి యువత జ్యోతి బాపూలేని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ ఉపాధ్యాయులు సత్తయ్య వివిధ పార్టీల నాయకులు సుధాకర్ రెడ్డి, భూమయ్య, ఎల్లారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బిక్షపతి, దయానంద రెడ్డి, మహేష్, ఈశ్వర్, కనకయ్య, జర్నలిస్ట్ నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బన్సీలాల్ పేట లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం బన్సీలాల్పేట్ సీసీ నగర్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.ఎస్. నారాయణ, డి. శ్రీనివాస్, పాండు గౌడ్, మారకొండయ్య, అనసూయ, జి.ఎల్. రమేష్ బాబు, సీపీ శంకర్, ఎంపీ సునీల్, రాజశేఖర్, విజయ్ కుమార్, మహేష్, నిరంజన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మెడ నుండి బంగారు చైన్ దొచూకెళ్లిన ముగ్గురు దొంగలు

సిద్దిపేట, వెలుతురు ఏప్రిల్ 11:

జగదేవ్పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంతం రామవ్వ 60 అనే మహిళ నుండి ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు బంగారు తాడును దోచుకెళ్లిన సంఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్లిన ఆమె, సాయంత్రం సుమారు 5:30 గంటలకు ఇంటికి తిరిగి వస్తుండగా, ముగ్గురు వ్యక్తులు ఒక బైక్పై వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు తాడును బలవంతంగా తెంపుకొని, ముగ్గురు కలిసి బైక్పై మునిగడప వైపు పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ రవిరాజు, ఎస్ఐ కృష్ణ రెడ్డి వివరాలు సేకరించి, పలు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నియోజకవర్గం ప్రతినిధి :

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం శేరిపల్లి గ్రామ పంచాయతీలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి నిధులతో మంజూరైన మూడు లక్షల సిసి రోడ్డు శనివారం పెద్దమ్మ గుడికొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి కి తన వంతు కృషి తప్పకుండ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్ర పావని మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# అణగారిన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలి

*** ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు**

సిద్దిపేట, వెలుతురు ఏప్రిల్ 11:

భారత దేశంలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలని అరుణోదయ విమలక్క అన్నారు. జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి తెలంగాణ క్రాంతిదల్ అధ్యక్షులు పృథ్వీ రాజ్ దరువు ఎల్లన్న ముఖ్యతిధిగా హాజారయ్యారు.ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాట్లాడే హక్కు లేనప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడ నడుస్తుందని అన్నారు. కొన్ని గ్రామాలల్లో ఇంతవరకు బతుకమ్మ ఆడని గ్రామాలు ఉన్నాయని బహుజన బతుకమ్మతో గ్రామాలల్లో చైతన్యం రావాలని అన్నారు. అంటరానితనం పోయి ప్రజలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయ ఎదగాలని ప్రజలు ఓటు హక్కు తో నిజమైన నాయకున్ని ఎన్నుకొని అవకాశం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇచ్చారని ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే టటుగా నాయకున్ని ఎన్నుకోవాలని, ఓటు అనే ఆయుధం రూపంలో డాక్టర్ అంబేద్కర్ రూపొందించ్చారని పేర్కొన్నారు.భారత దేశంలో అణగారిన వర్గాల మీద కుల విషవక్ష అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కొట్టాల యాదగిరి సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ ఎల్లేష్ పద్మారావు కుమార్ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చేబర్తి యాదగిరి వెంకట్ కిరణ్ ఉప సర్పంచ్ మామిళ్ళ కిషన్ యాదవ్ మచ్చ గణేష్ మరాఠి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# లక్నోలో మహాత్మా జ్యోతిబా ఫూలే 200వ జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

కులగణన నిర్వహించినందుకు , బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి , అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని సత్కరించిన ఎఐసిసి ఓబీసీ సెల్ నేతలు.. తెలంగాణలో వెనుకబడిన తరగతులు బడుగు బలహీన వర్గాలకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. సమావేశంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం సామాజిక న్యాయానికి చేసిన కుల గణనపై చర్చించారు.. రాజకీయ విద్య ఉద్యోగాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసనసభలో తీర్మానం చేశామని పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.. చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తన ఓబీసీ సెల్ను ఉత్తరప్రదేశ్లో బలోపేతం, సామాజిక న్యాయంపై ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ వాటాలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ సదస్సును జరిగింది.. తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు చత్తీస్ ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, ఉత్తరప్రదేశ్ పిసిసి చీఫ్ అజయ్ రాయ్, వంటి సీనియర్ నేతలు పాల్గొన్నారు..





# ప్రభుత్వ ఆసుపత్రిలో పటిష్ట బందోబస్తు

- **భద్రతా ఏర్పాట్లపై సీపీ సాయి చైతన్య సమీక్ష**
- **ఆత్మహత్యల నివారణ, అక్రమ పార్కింగ్పై ప్రత్యేక దృష్టి**

నిజామాబాద్ , వెలుతురు ఏప్రిల్ 11:

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి మరింత మెరుగైన భద్రత కల్పించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు. శనివారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ నెలకొన్న భద్రతా పరమైన సమస్యలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎంఅండ్హెచ్ఓతో కలిసి సుదీర్ఘంగా సమీక్షించారు. గతంలో ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఆత్మహత్యల ఘటనలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ఆసుపత్రి ప్రాంగణమంతా నిరంతరం నిఘా నీడలో ఉండేలా సీసీ కెమెరాల ఏర్పాటు, పటిష్టమైన బందోబస్తుపై సవివరంగా చర్చించారు. ఆసుపత్రిలో గతంలో జరిగిన శిశువుల అపహరణ ఉదంతాలను ప్రస్తావిస్తూ అపరిచిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని సీపీ ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని షెడ్ల కింద ఆశ్రయం పొందుతున్న అనాథల మృతికి సంబంధించిన అంశాలు, బయటి వ్యక్తులు ఆసుపత్రి పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలిపి వెళ్తున్న తీరును ఆయన పరిశీలించారు. అనధికార పార్కింగ్ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి వెలుపల ఉన్న దుకాణాల వల్ల అంబులెన్స్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని సూపరింటెండెంట్ సీపీ దృష్టికి తీసుకురాగా, దీనిపై తక్షణమే స్పందించిన ఆయన ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో ఆసుపత్రి యంత్రాంగం, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





# మత్తు వీడండి.. నవ జీవితాన్ని ప్రారంభించండి

- **జీజీహెచ్లో డి-అడిక్షన్ చికిత్స కేంద్రం ప్రారంభం**
- **వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీపీ సాయి చైతన్య**

నిజామాబాద్ , వెలుతురు ఏప్రిల్ 11:

యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో పెరగాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన డ్రగ్స్ విముక్తి చికిత్స కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పిల్లలు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు. ఆల్కహాల్ను ఏ రూపంలో తీసుకున్నా అది చట్టరీత్యా నేరమని, డ్రగ్ ప్రివెన్షన్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం డ్రగ్స్ నివారణపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఫార్మసీ, మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు తమ కుటుంబ సభ్యులు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోనే ఈ చికిత్స కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల బాధితులకు సకాలంలో వైద్యం అందించి, వారిని తిరిగి ఆరోగ్యవంతులుగా మార్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ నాగమోహన్, పీఓఎన్సీడీ డాక్టర్ వెంకన్న, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, శ్రీలత, నర్సింగ్ సూపరింటెండెంట్ చంద్రకళతో పాటు మెడికల్, నర్సింగ్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## అభిమానం అంటే అందని ద్రాక్ష కాదు..

# అక్కున చేర్చుకోవాల్సిన అనుబంధం!



జీవితం ఒక అనూహ్యమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో మనం ఎన్నో ఎత్తుపల్లాలను, వింత పరిస్థితులను చవిచూస్తుంటాం. పోగొట్టుకున్న సంపదను చెమటోడ్చి మళ్ళీ సంపాదించుకోవచ్చు, కునారిల్లిన ఆరోగ్యాన్ని ఔషధ సేవనంతో చక్కదిద్దుకోవచ్చు, ఒక పరీక్షలో వెనుకబడిన విద్యార్థి పట్టుదలతో మళ్ళీ విజయాన్ని ముద్దాడవచ్చు. కానీ, ఒక మనిషి మనపై కురిపించే నిష్కల్మషమైన అభిమానాన్ని గుర్తించడంలో విఫలమైతే, ఆ క్షణాన్ని, ఆ బంధాన్ని మళ్ళీ వెనక్కి తెచ్చుకోవడం అసాధ్యం. అది కాలప్రవాహంలో మౌనంగా కరిగిపోయే ఒక అపూర్వమైన, వెలకట్టలేని సంపద. దురదృష్టవశాత్తూ, చాలామంది ఈ నిజాన్ని తెలుసుకునేసరికి కాలం చేజారిపోతుంది.అసలు అభిమానం అంటే ఏమిటి? అది కేవలం ఒక పదమా? కాదు, అది మాటలకు అందని ఒక అద్భుతమైన అనుభూతి. ఆకలితో ఉన్నప్పుడు తల్లి ఆప్యాయంగా పెట్టే ముద్దలో, తన కన్నీళ్లను లోలోపలే దాచుకుని తండ్రి ఇచ్చే ధైర్యపు సలహాలో, అర్ధరాత్రి వేళ కష్టం వస్తే తోడుగా నిలిచే స్నేహితుడి ఫోన్ కాల్‌లో, మన ఆరోగ్యం గురించి ఆందోళన చెందే ప్రేయసి చూపులో ఇలా ప్రతి అడుగులోనూ అభిమానం వివిధ రూపాల్లో మనల్ని అక్కున చేర్చుకుంటుంది.కానీ విషాదమేమిటంటే, ఈ అనురాగాలన్నీ మనకు వెల్లువలా అందుతున్న సమయంలో మనం వాటిని చాలా తేలికగా తీసుకుంటాం. అమ్మంటే అలాగే ఉంటుందిలే,నాన్న బాధ్యత కదా ,స్నేహితుడికి అంతకంటే వేరేం పని ఉంది? అని వాటిని సహజమైనవి (Default settings) అని భావించి నిర్లక్ష్యం చేస్తాం. ఆ ప్రేమ వెనుక ఉన్న శ్రమని, ఆత్మార్పణని, వారు మన కోసం పడే నిరీక్షణని గమనించడానికి మనకు మనసు ఉండదు.మన సమాజంలో ఒక విచిత్రమైన, విచారకరమైన ధోరణి ఉంది. ఎవరైనా మనపై అమితమైన అభిమానం చూపిస్తే, అది లోకం తీరుగా భావించి పట్టించుకోము. కానీ అదే వ్యక్తి చిన్న పొరపాటు చేసినా, లేదా ఏ కారణం చేతనైనా మనల్ని విస్మరించినా, అది గుండెల్లో దిగిన శూలంలా భావిస్తాం. ఇచ్చే వారి హృదయంలోని ఆర్తి మనకు అర్థం కాదు, పొందేవారి ఆనందం మన కళ్లకు ఆనదు.అభిమానాన్ని అర్థం చేసుకోలేకపోవడం కేవలం అజ్ఞానం కాదు అది ఒక హృదయపు నిద్ర. ఆ నిద్ర వీడడానికి కొన్నిసార్లు జీవితమే ఒక పెద్ద కుదుపు ఇవ్వాల్సి వస్తుంది.ఒక తల్లి దైనందిన జీవితాన్ని నిశితంగా పరిశీలించండి. సూర్యోదయానికి ముందే మేల్కొని, పిల్లల ఇష్టాయిష్టాలను గమనిస్తూ వంట చేసి, వారిని తీర్చిదిద్ది, రాత్రింబవళ్లు వారి క్షేమం కోసం తపించే ఆ మాతృమూర్తికి, ఎప్పుడైనా అమ్మా, నీ అభిమానం నా జీవితాన్ని నిలబెట్టింది అని చెప్పే తీరిక మనకు దొరుకుతుందా? ఈ రోజు కాకపోతే రేపు చెబుదాం అనే భ్రమలో బతుకుతూ, ఆ రేపు ఎప్పటికీ రాకుండానే ఆ అనుబంధం అర్థాంతరంగా ముగిసిపోవచ్చు.మనుషులు ఎందుకు ఇంతటి భావరహితంగా మారుతున్నారు? దీని వెనుక మానసికమైన బలహీనతలు కొన్ని ఉన్నాయి. మనం పుచ్చుకోవడంలో నిపుణులం కాదు. ఎవరైనా సహాయం చేస్తే, వారికి ఖాళీ సమయం ఉంది కాబట్టి చేశారేమో అని తక్కువ చేసి చూస్తాం. మన కోసం ఒకరు నిద్ర త్యాగం చేసినా, శ్రమించినా అది వారి అవసరం అనుకుంటాం తప్ప, వారి హృదయం మన కోసం స్పందిస్తోందని గుర్తించలేం.నేను నా కాళ్ల మీద నిలబడ్డాను, నాకెవరి అవసరం లేదు అనే మిథ్యాహంకారం మనల్ని బంధాలకు దూరం చేస్తుంది. ఎవరి సహాయాన్నైనా స్వీకరించడం బలహీనత అని భావించడం పెద్ద పొరపాటు. వాస్తవానికి, అభిమానాన్ని స్వీకరించడం అనేది ఒక గొప్ప మానవీయ ఔదార్యం. కొందరికి ప్రతి విషయంలోనూ శంకించడమే పని. ఈ వ్యక్తి నాపై ఎందుకు ఇంత అభిమానం చూపిస్తున్నాడు? దీని వెనుక ఏమైనా స్వార్థం ఉందా? అని నిరంతరం తర్కిస్తూ ఉంటారు. ఈ అనుమానపు తెరల మధ్య ఎదుటివారి స్వచ్ఛమైన మనసు వారికి కనుమరుగైపోతుంది. ఫలితంగా, నిజమైన అభిమాని నొచ్చుకుని దూరమవుతాడు. తెలుగు సాహిత్యం అభిమానానికి ఎంతో ప్రాముఖ్యతనిచ్చింది. ఆపదలో ఆదుకున్నవాడే అసలైన నేస్తం అని పెద్దలు చెప్పిన మాట అక్షర సత్యం. అయితే, కేవలం ఆపద వచ్చినప్పుడే కాదు, మనం సుఖాల్లో ఉన్నప్పుడు కూడా మన చుట్టూ ఉండి మురిసిపోయేవారిని గుర్తించడం ముఖ్యం. అభిమానం అనేది ఆపత్కాలంలో వచ్చే మెడిసిన్ లాంటిది మాత్రమే కాదు, అది నిత్యజీవన ప్రయాణంలో మనకు తోడుండే శ్వాస వంటిది.

మరో ఉదాహరణ చూద్దాం. మన జన్మదినం నాడు మనం ఎవరి కోసం ఎదురుచూస్తాం? మనకు బాగా ఇష్టమైన సెలబ్రిటీనో లేక మనం ఆశపడే ఒక వ్యక్తి అర్ధరాత్రి మెసేజ్ చేయాలని కోరుకుంటాం. వారు చేయకపోతే నిరాశ చెందుతాం. కానీ అదే సమయంలో, మన క్షేమాన్ని కాంక్షించే ఒక సాధారణ మిత్రుడో లేదా బంధువో పొద్దున్నే ఫోన్ చేసి మనసారా దీవిస్తే, ఆ పిలుపులోని వెచ్చదనాన్ని మనం ఆస్వాదించం. ఎందుకంటే మనం ప్రేమను ఒక కొలత బద్దతో కొలవాలని చూస్తాం. కానీ అభిమానం అనేది హద్దులు లేని ఆకాశం. నేటి ఆధునిక కాలంలో సంబంధాలు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. మన చేతుల్లో ఉన్న స్మార్ట్‌ఫోన్లు మనల్ని ప్రపంచానికి దగ్గర చేస్తున్నాయి కానీ, పక్కన ఉన్న మనుషులకు దూరం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో వేలమంది అపరిచితుల పోస్టులకు లైక్ లు కొట్టే మనకు, ఇంట్లో మన కోసం ఆశగా ఎదురుచూసే వారి పలకరింపునకు ఒక చిన్న థాంక్యూ చెప్పే తీరిక లేకుండా పోయింది. ఇది మన కాలపు అతిపెద్ద సామాజిక విషాదం. వర్చువల్ ప్రపంచంలో ప్రేమను వెతుక్కుంటూ, వాస్తవ ప్రపంచంలో అందుబాటులో ఉన్న అనురాగాన్ని కాలదన్నుకుంటున్నాం.ఒక అనుభవజ్ఞుడు చెప్పినట్లుగా,అభిమానం చూపే వ్యక్తి బలహీనుడు కాదు, ఆ అభిమానాన్ని స్వీకరించలేని వాడే అసలైన బలహీనుడు. ఈ మాటను మనం లోతుగా ఆలోచించాలి. ఎదుటివారి ప్రేమను గుర్తించి, దానిని గౌరవంగా స్వీకరించడం మనల్ని మరింత సంపూర్ణమైన మానవులుగా తీర్చిదిద్దుతుంది. అది మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుంది.కాబట్టి, మిత్రులారా! ఈ రోజు నుంచైనా ఒక్క క్షణం ఆగి ఆలోచించండి. మీ చుట్టూ మీ క్షేమం కోరే వారు ఎవరున్నారు? ఎవరైనా మీ కోసం త్యాగం చేస్తున్నారా? ఎవరి కళ్లలో మీ పట్ల ఆత్మీయత కనిపిస్తోంది? వారిని గుర్తించండి. వారికి చిన్న చిరునవ్వుతోనో, కృతజ్ఞతతో కూడిన మాటతోనో బదులివ్వండి.నీ అభిమానం నాకు అర్థమైంది, నీవు నా జీవితంలో ఉన్నందుకు సంతోషంగా ఉంది ఈ చిన్న వాక్యం ఎంతటి మంత్రంలా పనిచేస్తుందో తెలుసా? అది ఎదుటివారిలో నిరాశను పారద్రోలి, ఒక కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. అభిమానాన్ని అర్థం చేసుకున్న మనిషి జీవితంలో ఎన్నటికీ ఒంటరివాడు కాడు. అతడి చుట్టూ ఎప్పుడూ ఒక అదృశ్యమైన ప్రేమ కవచం రక్షణగా ఉంటుంది.అభిమానాన్ని గుర్తించండి, దానిని ప్రతిఫలించండి, వీలైనంతగా అందరికీ పంచండి. ఈ లోకాన్ని మరింత సుందరమైన నందనవనంగా మార్చే శక్తి మీ చేతుల్లోనే ఉంది. కాలం ఎవరి కోసం ఆగదు, కానీ మనం పంచే అభిమానం కాలాతీతంగా నిలిచిపోతుంది. ఆ అమోఘమైన శక్తిని మీ సొంతం చేసుకోండి. జీవితాన్ని ఒక మధుర కావ్యంగా మార్చుకోండి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తి

శనివారం రోజున ఏప్రిల్ 11, 2026న ఆయన 199వ జయంతి సందర్భంగా వారికి జోహార్లు అర్పిస్తూ...

**మహాత్మా జ్యోతిరావు పూలే:**

సంస్థాగత దోషాల సవరణ మరియు సామాజిక పునర్నిర్మాణం ఒక సమగ్ర పరిశోధనా నివేదిక. భారతదేశ సామాజిక చరిత్రలో పందొమ్మిదవ శతాబ్దం ఒక కీలకమైన మలుపు. ఆ కాలంలో నెలకొన్న అమానుషమైన కుల వివక్షను, విద్యారంగంలో ఉన్న అసమానతలను మరియు పరిపాలనా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపి, వాటిని సంస్కరించడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే.

పూలే అప్పట్లో విద్యాసంస్థలు మరియు సామాజిక సంస్థలు చేసిన "తప్పులను" ఎలా సరిదిద్దారో, అలాగే ప్రస్తుత కాలమాన పరిస్థితుల ప్రకారం నేటి తిథి ప్రాముఖ్యతను విశ్లేషిస్తూ ఈ నివేదిక రూపొందించబడింది.

**ఏప్రిల్ 11, 2026:**

**కాలమాన విశ్లేషణ మరియు జ్యోతిరావు పూలే సిద్ధాంతాలతో దాని సంబంధం**

జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న జన్మించారు. 2026 ఏప్రిల్ 11 శనివారం నాటి పంచాంగ వివరాలను పరిశీలిస్తే, ఆ రోజుకు సామాజిక సంస్కరణల దృక్కోణంలో గొప్ప ప్రతీకాత్మకత ఉంది. ఈ రోజు శనివారం కావడం, శని గ్రహం క్రమశిక్షణ, విధి నిర్వహణ మరియు దీర్ఘకాలిక ఆలోచనా ధోరణికి చిహ్నంగా పరిగణించబడుతుంది. పూలే తన జీవితాంతం పడ్డ శ్రమ, సమాజంలోని అట్టడుగు వర్గాల పట్ల ఆయన చూపిన బాధ్యతాయుతమైన వైఖరి ఈ శనివారపు లక్షణాలతో సరిపోలుతాయి. ఏప్రిల్ 11, 2026 నాటి పంచాంగ వివరాలు

అంశం వివరాలు ప్రతీకాత్మక అర్థం తిథి కృష్ణపక్ష నవమి (అర్ధరాత్రి 00:37:37 వరకు) గతంలోని తప్పులను సరిదిద్దుకోవడం, అనవసరమైన ఆచారాలను తొలగించడం.

నక్షత్రం ఉత్తరాషాఢ (మధ్యాహ్నం 13:39:54 వరకు), ఆపై శ్రవణం సత్యం, సరైన ప్రవర్తన మరియు సామూహిక సంక్షేమం కోసం నిలబడటం.

యోగం సిద్ధ యోగం (సాయంత్రం 18:38:52 వరకు) నిశ్శబ్దంగా, స్థిరంగా లక్ష్యాలను సాధించడం.

చంద్ర రాశి మకరం (రోజంతా) ఫలితాల ఆధారిత కృషి, ఆచరణాత్మక ప్రణాళికలు.

కరణం తైతిల (మధ్యాహ్నం 12:01 వరకు), ఆపై గరజ ఉద్దేశపూర్వకమైన చర్య మరియు క్రమశిక్షణతో కూడిన ప్రయత్నం.

కృష్ణ పక్ష నవమి తిథి సాధారణంగా శుభకార్యాలకు కాకుండా, ప్రక్షాళన కోసం, లోపాలను సరిదిద్దడం కోసం అనువైనదిగా భావిస్తారు. పూలే తన జీవితాంతం సామాజిక ప్రక్షాళన కోసమే పని చేశారు. అలాగే ఉత్తరాషాఢ నక్షత్రం విశ్వేదేవతలకు సంబంధించినది, ఇది సత్యం మరియు సరైన ధర్మం కోసం నిలబడే స్థైర్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్నం తర్వాత వచ్చే శ్రవణ నక్షత్రం వినడం, నేర్చుకోవడం మరియు జ్ఞానాన్ని గ్రహించడాన్ని సూచిస్తుంది, ఇది పూలే విద్య ద్వారా జ్ఞానోదయం కలిగించాలనే ఆశయానికి అద్దం పడుతుంది.

**విద్యాసంస్థల "తప్పులు" మరియు పూలే సవరణలు:**

**ఒక చారిత్రక విశ్లేషణ**

పందొమ్మిదవ శతాబ్దపు విద్యావ్యవస్థలో ప్రధానంగా రెండు రకాల లోపాలు ఉండేవని పూలే గుర్తించారు. ఒకటి బ్రిటిష్ వారి మెకాలే విద్యా విధానంలోని పరిమితులు, రెండోది సంప్రదాయ భారతీయ పాఠశాలల్లో ఉన్న వివక్ష.

**మెకాలే కంటే ముందు:**


దేశీయ విద్యా వ్యవస్థలోని వాస్తవాలు మెకాలే 1835లో తన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టక ముందు భారతదేశంలో బలమైన దేశీయ విద్యా వ్యవస్థ ఉండేది. థామస్ మన్రో (1822) మరియు విలియం ఆడమ్స్ (1835) వంటి బ్రిటిష్ అధికారుల సర్వేల ఆధారంగా ఈ క్రింది వాస్తవాలు వెల్లడయ్యాయి:

**బ్రాహ్మణ పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల ఆధిక్యం:**

థామస్ మన్రో నివేదిక ప్రకారం, అప్పట్లో బ్రాహ్మణులు నడిపిన వీధి బడులలో కూడా విద్యార్థులలో మెజారిటీ వెనుకబడిన వర్గాల వారే ఉండేవారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో 1,57,195 మంది విద్యార్థులలో శూద్రులు మరియు ఇతర అట్టడుగు వర్గాల వారు 65% నుండి 75% వరకు ఉండగా, బ్రాహ్మణులు కేవలం 20% నుండి 25% మాత్రమే ఉండేవారు.

**విద్యా వ్యాప్తి:**

బెంగాల్ మరియు బీహార్ ప్రాంతాల్లో కూడా



వెనుకబడిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉండేదని, కొన్ని జిల్లాల్లో బ్రాహ్మణేతర ఉపాధ్యాయులు కూడా ఉండేవారని విలియం ఆడమ్స్ నివేదిక స్పష్టం చేసింది. అయితే, ఈ విద్య ప్రాథమిక స్థాయికి మాత్రమే పరిమితమై ఉండేది.

**మెకాలేకు వ్యతిరేకంగా పూలే విప్లవం:**

అధోముఖ వడపోత సిద్ధాంతం తిరస్కరణ

మెకాలే ప్రతిపాదించిన 'అధోముఖ వడపోత సిద్ధాంతం' (Downward Filtration Theory) ద్వారా విద్య కేవలం ఉన్నత వర్గాలకే పరిమితమై, అది కింది స్థాయి ప్రజలకు అందకుండా పోయిందని పూలే గుర్తించారు. మెకాలే ఆంగ్ల విద్యను ఒక "క్లర్కుల తయారీ కేంద్రం"గా మార్చగా, పూలే దీనికి పూర్తిగా వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలకు నేరుగా ప్రాథమిక విద్య అందాలని నిర్ణయించుకున్నారు.

పూలే తన నిర్ణయాల ద్వారా మెకాలే విధానాన్ని ఇలా సవరించారు.

**ప్రజాధనం వినియోగం:**

సామాన్య ప్రజల నుండి వచ్చే పన్నులను ఉన్నత వర్గాల ఉన్నత విద్య కోసం కాకుండా, ప్రతి గ్రామంలోని సామాన్యుల ప్రాథమిక విద్య కోసం వాడాలని పూలే డిమాండ్ చేశారు.

**వృత్తి విద్య:**

మెకాలే విధానం ఆంగ్ల సాహిత్యంపై దృష్టి పెట్టగా, పూలే రైతుల బిడ్డల కోసం వ్యవసాయం, వడ్రంగం వంటి ఉపాధి నైపుణ్యాలను బోధించాలని నిర్ణయించారు.

పూలే 'బ్రాహ్మణ వ్యతిరేకత' మరియు బ్రిటిష్/ పాశ్చాత్య ఆలోచనా ప్రభావం

పూలే యొక్క సామాజిక మరియు బ్రాహ్మణ వ్యతిరేక దృక్పథంపై బ్రిటిష్ పాలన మరియు పాశ్చాత్య మేధావుల ప్రభావం గణనీయంగా ఉందని చరిత్రకారులు పేర్కొంటారు. ఇది ప్రధానంగా మూడు అంశాల ద్వారా క్రోడీకరించబడింది:

**మిషనరీ విద్యా ప్రభావం:**

పూలే పూణేలోని స్కాటిష్ మిషన్ హైస్కూల్‌లో చదువుకున్నారు. అక్కడ ఆయనకు లభించిన విద్యా పరిజ్ఞానం, మిషనరీలు హిందూ సమాజంలోని కుల వివక్షను విమర్శించే తీరు ఆయన ఆలోచనలను ప్రభావితం చేశాయి.

**థామస్ పైన్ 'రైట్స్ ఆఫ్ మ్యాన్':**

పూలేపై పాశ్చాత్య మేధావి థామస్ పైన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మ్యాన్' (Rights of Man) పుస్తకం తీవ్ర ప్రభావం చూపింది. మానవ హక్కులు, సమానత్వం అనే భావనలను ఆయన ఈ పుస్తకం ద్వారా గ్రహించి, భారతీయ కుల వ్యవస్థను విశ్లేషించారు.

**ఆర్య ఆక్రమణ సిద్ధాంతం (Aryan Invasion Theory):**

బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన 'ఆర్య ఆక్రమణ సిద్ధాంతం'ను పూలే తన పోరాటానికి ఒక ఆయుధంగా మలుచుకున్నారు. బ్రాహ్మణులు విదేశీయులని (ఆర్యులు), ఇక్కడి మూలవాసులను (శూద్రులు) వారు అణచివేశారని వాదించడం ద్వారా ఆయన ఒక సరికొత్త చారిత్రక విశ్లేషణను ముందుకు తెచ్చారు.

**ఈ సిద్ధాంతం పూర్తిగా బ్రిటిష్ వారి 'డివైడ్ అండ్ రూల్' పాలసీలో భాగంగా వచ్చిందని కొందరు విమర్శించినప్పటికీ, పూలే దీనిని సామాజిక చైతన్యం కోసం వాడుకున్నారు.**

పూలే తన 'గులాంగిరి' పుస్తకాన్ని అమెరికాలో బానిసత్వాన్ని వ్యతిరేకించిన వారికి అంకితం ఇవ్వడం కూడా ఆయన పాశ్చాత్య ఆలోచనా ధోరణికి మరియు అంతర్జాతీయ సమానత్వ దృక్పథానికి నిదర్శనం.

పూలే దృష్టిలో 'బ్రాహ్మణవాదం' మరియు బ్రాహ్మణ మిత్రులు

పూలే విమర్శించింది వ్యక్తులను కాదు, కేవలం 'బ్రాహ్మణవాదాన్ని' (Brahminism) మాత్రమే. ఆయన దృష్టిలో బ్రాహ్మణవాదం అంటే:

**జ్ఞాన గుత్తాధిపత్యం:**

విద్యను కేవలం ఒక వర్గానికే పరిమితం చేయడం.

**మానసిక బానిసత్వం:**

మతం మరియు పురాణాల పేరుతో అణగారిన వర్గాలను భయం, మూఢనమ్మకాలలో ఉంచడం.

**మధ్యవర్తిత్వం:**

దేవుడికి, మనిషికి మధ్య పూజారి అనే మధ్యవర్తి ఉండి దోచుకోవడం.

అయితే, పూలేకు సామాజిక సంస్కరణల్లో తోడుగా నిలిచిన వారిలో సదాశివ్ బల్లాల్ గోవాండే, మోరో విఠల్ వల్వేకర్, సఖారాం యశ్వంత్ పరాంజపే వంటి బ్రాహ్మణ మిత్రులు ఉన్నారు. వీరు పాఠశాలల నిర్వహణలో పూలేకు వెన్నుదన్నుగా నిలిచారు. పూలే దృష్టిలో తప్పు అనేది వ్యవస్థలో ఉంటుంది తప్ప, సంస్కరణ కోరుకునే వ్యక్తులపై కాదు.

**ముగింపు**

జ్యోతిరావు పూలే పోరాటం వ్యవస్థాగత లోపాలపైనే తప్ప వ్యక్తులపై కాదు. మెకాలే విద్యా విధానం కంటే ముందు దేశీయ పాఠశాలల్లో శూద్రులు మెజారిటీగా ఉన్నప్పటికీ, వారు ఉన్నత విద్యకు మరియు గౌరవానికి దూరమయ్యారని ఆయన గుర్తించారు. బ్రిటిష్ విద్యా విధానాన్ని మరియు పాశ్చాత్య హక్కుల సిద్ధాంతాలను ఉపయోగించుకుంటూనే, ఆయన భారతీయ సమాజంలోని కుల వివక్షను అంతం చేయడానికి ప్రయత్నించారు. ఏప్రిల్ 11, 2026 నాటి నవమి తిథి మనకు ఇచ్చే సందేశం కూడా ఇదే గతంలోని పొరపాట్లను సరిదిద్దుకుని, సత్యం మరియు సమానత్వంతో కూడిన విజయాన్ని సొంతం చేసుకోవాలని కోరుకుందాం.



(సేకరణ)
పి.ప్రసన్న కుమార్ శర్మ
రాష్ట్ర ప్రదాన కార్యదర్శి
టి పి సి సి

# గ్రాండ్ గా ఐ క్యాబ్స్ ట్రాన్స్ పోర్ట్ సర్వీసెస్ ప్రారంభం.




- పర్యావరణ పరిరక్షణతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలను అధికారంగా నేడు చేర్చిన "ఐ క్యాబ్స్" కు నా అభినందనలు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 11:
శనివారం 128 చింతల్ డివిజన్ హెచ్ఎంటీ గ్రౌండ్స్ లో "ఐ కార్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్" ఆధ్వర్యంలో నూతన ప్రవేశపెట్టిన ఈవీ వాహనాల చేర్పు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై వాహనాలకు జెండాను ఊపి సేవలను అధికారికంగా ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 15 సంవత్సరాల సుధీర్ఘ అనుభవంతో 100కు పైగా కంపెనీల క్లయింట్లకు సేవలను మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కంపెనీలు, ఉద్యోగులకు పాటు సురక్షితమైన, సమయపాలనతో కూడిన మంచి సర్వీసులను అందిస్తున్న "ఐ కార్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్" ఈవీలను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన జ్యోతిరావ్ పూలే చేసిన సేవలు చిరస్మరణీయం

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 11:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో శనివారం 130 సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో, సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లలో మహిళా విద్యా విస్తరణకై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా సూరారం 60 గజాలు, తెలుగు తల్లి నగర్ లలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన జ్యోతిబా పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు చూపిన మార్గంలో నేటి యువత పయనించి విద్యా, సమాన హక్కుల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోళ్ల రాజు గౌడ్, కార్యదర్శి ముద్దా మహేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, సభ్యులు కృష్ణ, నాగరాజ్, నరసింహ, కవిత, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పోలే శ్రీకాంత్, దుండిగల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రభాకర్, యూసుఫ్, ఏవి శేషాచారి, శ్రీనివాస్ రెడ్డి, తారా సింగ్, మంగ, చందు, కరాటే శ్రీను, కోల శ్రీకాంత్, వేణు ముదిరాజ్, కైసర్ బాషా, సాయిరాం రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులు



- అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంతన్న

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 11:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు CMRF మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.
చింతల్ నివాసి వేముల లక్ష్మమ్మ కి రూ. 60,000/ మరియు గాయం సుస్మిత రెడ్డి కి రూ. 60,000/ ,రంగనగర్ కాలనీ చింతల్ నివాసి నాగరాజు కి రూ. 60,000/,కూకట్ పల్లి నివాసి గోంగుల రాజు కి రూ. 56,500/ , బాచుపల్లి నివాసి కొర్ర సునీత రాణి కి రూ. 47,500/ చెక్కుల ను అందచేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి ప్రతీక పూలే..

- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..



కూకట్ పల్లి ఏప్రిల్ 11 వెలుతురు:
బహుజన చైతన్యానికి వెలుగునిచ్చిన మహానుభావుడు, కులవివక్ష నిర్మూలనకు అహర్నిశలు పోరాడిన సంస్కర్తగా పేరుగాంచిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.
డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు సీట్లు పంచి సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహిళా సాధికారత, విద్యా విస్తరణలో ఆయన చూపిన దారి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల బద్రయ్య, ప్రవీణ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, గాయకుడు శంకర్, విక్రమ్, మధు, సత్యనారాయణ, యశ్వంత్, యాదయ్య, రాంచందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్ రావు, బాబు, కుమార్, రవీందర్, అంజి, జగదీష్, శ్రీధర్, అనిల్, సంపత్, వెంకటేష్, మహేష్, నరహరి, రామ్మూర్తి, యాదగిరి, మోహన్ చారి, సంతోష్, సతీష్, హరీష్, వినయ్, నవీన్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- మహాత్మజ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలి ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్



మంచాల వెలుతురు ఏప్రిల్ 11:
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలసందర్భంగా ఆరుట్ల గ్రా మంలో ప్రజాసంఘాలనాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈసందర్భంగా ప్రజాసంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే 11ఏప్రిల్ 1827పూణేలోని మహారాష్ట్రలో జన్మించాడు 199వ జయంతి వేడు కలలోఈ సమాజంలో మొట్టమొదటి అంటరానితనానికి వ్యతిరేకంగా జ్యోతిబాపూలే కార్యక్రమాలు నిర్వ హించినారు అస్పూర్తిత అంతరాన్నితనంఆ రోజులలో ఎంతో ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు మైనార్టీ వర్గాలకు చదువు రావాలని లక్ష్యంతో చదువుతూనే భారతదేశానికి ఒక విప్లవాత్మకమైన మార్పువస్తుందని ఆనాడే స్వతంత్రం కంటే ముందే పోరాడేటటువంటి మొట్టమొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్యకు చదువు చెప్పి తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్ర లో నిలిపాడు వితంతువులకు వివాహాలు జరి పించడం చదువుకోలేని నిరుపేద విద్యార్థులకు హాస్టల్లో నిర్మించడం అనేక ఉద్యమాలు చేసి నేటితరానికి ఆ దర్శంగా నిలిచాడు మహిళలకు చదువు వద్దని ఆరోజులలో చేసినటువంటి కుట్రలను తిప్పికొట్టి సమాజంలో మహిళలు కూడా చదువుకోవాలని అనేక పోరాటాలు నిర్మించడంలో సావిత్రి బాయి పూలే జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలు నేటి తరాన్ని గుర్తించుకోవాలి సమాజంలో కులంమతంవిద్వేషం లేకుండా మనుషు లంతా సమానంగా ఉండాలని కోరుకున్న వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అలాంటి త్యాగదనులను నేటిత రం గుర్తించుకొని మనమంతా ప్రయాణం చేసి సమాజమార్పు కోసం ముందునడవాలి ఈకార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకంబాలరాజ్ ముదిరాజ్ కా ర్యదర్శి చిందం శ్రీశైలం మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సలాం సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొంగర జ నార్దన్ రెడ్డి. గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ రావులభాష వెదిరె రమణారెడ్డి ప్రజాగళం దామెర భూపాల్ హై కోర్ట్ న్యాయవాది రావుల సాయికిరణ్ కంబాలపల్లి బుగ్గరాముల మారలక్ష్మణ్ వస్పరికుమార్ బుడగల పర మేశ్ కోరే శ్రీను గడ్డం శ్రీను అన్నం గళ్ళ శంకర్ సిహెచ్ గిరి తలారి కృష్ణ ముదిరాజ్ మంకు శంకర్ నూకం నరసింహ తదితరులు పాల్గొన్నారు

**ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశా లలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ ప్రతిఒక్కపౌరుడు జ్యోతిరావుపూలే అ డుగుజాడల్లో నడవాలి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి అని అన్నారు ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు మోహన్ గౌడ్ బిటిఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు శ్రీకాంత్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు కొండిగారి శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయులు రాజు రమేష్ ఐలయ్య చిన్నికృష్ణ హతిరాం శ్రీలత శివరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**ఆరుట్ల గ్రామపంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు**

ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యో తిరావు పూలే చేసిన సేవలు ప్రతిపౌరుడు ఆదర్శంగా తీసుకోవాలి మహాత్మజ్యోతిరావుపూలే ఆశయసాధన కోసం పనిచేయాలి అన్నారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు అనంగళ్ళ జగన్నాథం మం ద మాధవి మోహన్‌రెడ్డి మంకు మమత వినోద్ పున్నంరాము మాడుగుల బాలమణి కృష్ణగౌడ్ లాలగారి మన్నెమ్మ సాతిరి సత్యం సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ గ్రామపంచాయతీ కారోబార్ సాతిరి శంకరయ్య సిబ్బంది ఆనంగళ్ళ నరేందర్ అర్జున్ తదిత రులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావు పూలే ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నా బొంగు రఘు గౌడ్

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 11:



మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మహాత్ముని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నా
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్
పూలే గారు కేవలం ఒక వ్యక్తి కాదు... సమాజంలో ఉన్న అసమానతలపై ప్రశ్న వేసిన ఒక చైతన్యం.

**కానీ ఈ రోజు మనం ఒక నిజం గమనించాలి...**

విగ్రహాలకు పూలమాలలు వేయడం సులభం... ఫోటోలకు నివాళులు అర్పించడం సులభం... కానీ వారి ఆశయాలు అమలు కావడం కోసం మనం కృషి చెయ్యాలి.
విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పేద ప్రజలకు నిజమైన ఫలాలు అందినప్పుడు, పేద వర్గాలకు నిజంగా రాజ్యాధికారం దక్కినప్పుడు మాత్రమే వారి ఆశయాలు సాధించిన వారము అవుతాము.
నేటి వ్యవస్థలో పెట్టుబడి, కార్పొరేట్ ప్రభావం బలంగా వినిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల హక్కులు, పేదల అభివృద్ధి మరింత బలపడాలి. పాలన నిజంగా ప్రజల చేతికి చేరినప్పుడే పూలే గారి కల నెరవేరుతుంది.
మహిళల విషయానికి వస్తే—స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్లు, రేపు 50% వరకు చట్టపరమైన అసెంబ్లీ పార్లమెంట్లో అవకాశాలు రానున్నాయి . కానీ ఆ పదవుల్లో నిజమైన అధికార సార్థకత ఎంతవరకు ఉండబోతుందన్నదే ప్రశ్న.
చాలాచోట్ల మహిళల పేరుతో పదవులు ఉన్నా... నిర్ణయాలు మాత్రం వేరే చేతుల్లోనే కొనసాగుతున్నాయి. ఇదేనా పూలే గారి కల?
సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేశారు. ప్రతి ఆడపిల్ల చదువుకోవాలి... ప్రతి మహిళ స్వతంత్రంగా నిలబడాలి అన్నదే వారి సంకల్పం.
మనం వారి ఆశయాలను కొనసాగిస్తున్నామా? లేక కేవలం వేడుకలకే పరిమితం చేస్తున్నామా?

**నిజమైన నివాళి అంటే పూలమాలలు వేయడమే కాదు...**

మహిళలకు నిజమైన స్వేచ్ఛ ఇవ్వడం... వారి చేతిలో నిజమైన అధికారం ఇవ్వడం... గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు పేద ప్రజలకు విద్య, వైద్యం, జీవనోపాధి అవకాశాలు అందించడం.
అప్పుడే అది మహాత్మా పూలే గారికి మన ఘనమైన నిజమైన నివాళి అవుతుందన్నారు.

# కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే

- ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. లలితా దేవి




కొండాపూర్ వెలుతురు ఏప్రిల్ 11:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా 6వ రోజు "డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే"*ను జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. లలితా దేవి , ప్రోగ్రామ్ ఆఫీసర్లు , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ స్ తో కలిసి జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌ను సందర్శించి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, డ్రగ్ కంట్రోల్ అథారిటీ ,ఈగిల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో నిర్వహించారు.
మొదటగా డీఎంహెచ్ ఓ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ద్వారా అలవాటు కలిగించే ఔషధాల దుర్వినియోగాన్ని నిరోధించడం, నాణ్యమైన మరియు సురక్షిత ఔషధాల అందుబాటును నిర్ధారించడం, డ్రగ్ దుర్వినియోగాన్ని అరికట్టడం పై ప్రజల్లో చైతన్యం కల్పించారు.
తదుపరి కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో కొనసాగింది, ఇది సురక్షిత, సమర్థవంతమైన ఔషధ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు సంకేతంగా నిలిచింది.ఆ తరువాత డ్రగ్ కంట్రోల్ అథారిటీ మరియు ఈగిల్ టీమ్ ప్రతినిధులు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు, డ్రగ్ దుర్వినియోగం నివారణపై ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ మరియు వ్యాసరచన పోటీలలో విజేతలైన ఫార్మసీ, నర్సింగ్ , పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు, యువతలో అవగాహన పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషించింది.
సభలో మాట్లాడిన డా. లలితా దేవి గారు డ్రగ్ నియంత్రణలో కఠిన చర్యలు, రెగ్యులేటరీ వ్యవస్థ బలోపేతం, మరియు విభాగాల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఈగిల్ టీమ్ డీఎస్పీ రమేష్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్ , డి సి ఎ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ , జిల్లా ఆసుపత్రి కొండాపూర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. చంద్ర కృష్ణ పాల్గొని, డ్రగ్ దుర్వినియోగం నివారణలో విభాగాల సమన్వయం అవసరాన్ని వివరించారు.
ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌లోని రిక్రియేషన్ సెంటర్‌ను సందర్శించి, నిర్వహించిన రంగోలి కార్యక్రమాన్ని అభినందించారు. హెల్త్ వీక్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సిబ్బందిని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఇతర విభాగాల ప్రతినిధులు ఇంకా 200 మంది దాకా పాల్గొని, డ్రగ్ నియంత్రణ మరియు ప్రజారోగ్య పరిరక్షణపై తమ కట్టుబాటును తెలియజేశారు.

# వివాహ వేడుకకు హాజరైన ఆర్కే స్ట్రీట్ అధ్యక్షుడు పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి ఏప్రిల్ 11 వెలుతురు:
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి తన స్నేహితుడు గరికపాటి వేణు ప్రసాద్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కనిష్ట పుత్రిక యామిని వివాహ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, వధూవరులు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యంతో కలకాలం ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వారి దాంపత్య జీవితం సాఫల్యవంతంగా కొనసాగాలని భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ వేడుకల్లో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జి. ప్రసాద్, శ్రీధర్, సూర్యనారాయణ, కుమార్, సురేష్, రమేష్, మోహన్ రావు తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీ ఎస్సీ ఎస్టీలకు మొదట చదువునందించింది మహాత్మ జ్యోతిబాపూలే:



- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఏప్రిల్ 11:
సంఘసంస్కర్త మహాత్ముడు జ్యోతిబాపూలే 200 జయంతి కార్యక్రమాన్ని సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు బీసీ మరియు ఎస్సీ ల ఉపకులాల సంఘ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం ఈ దేశంలో బ్రాహ్మణులకు, క్షత్రియులకు,వైశ్యులకు మాత్రమే చదువుకునే హక్కు ఉండేదని, మిగతా కులాల వారు చదువుకు నిరాకరించబడిందని అలాంటి సమయంలో మాలి (తెలంగాణా లో ముదిరాజ్ ) కుటుంబంలో పుట్టి పూలు అమ్ముకునే కుటుంబం నుండి వచ్చి మిషనరీ పాఠశాలలో చదువును అభ్యసించి ఆ చదువును మొదటగా తన భార్యకు నేర్పించి అక్కడి నుండి కుల మతాలకతీతంగా అందరికీ చదువును నేర్పించడం మొదలుపెట్టిన ఈ దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేనని కొనియాడారు. రాజ్యాంగం రాసినటువంటి మహానుభావుడు అంబేద్కర్ కూడా పూలే ని తన గురువుగా పేర్కొనడం వెనకాల పూలే దంపతులు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. నేడు శివాజీ జయంతులను జరుపుకోవడానికి ముఖ్య కారణం శివాజీ చరిత్రను తెలుసుకొని శివాజీ జయంతులను మొదటిసారిగా నిర్వహించింది మహాత్మ జ్యోతిబాపూలే అని ఇలాంటి చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత నేటి యువకుల పైన ఉన్నదని అన్నారు. మతం పేరుతో కులం పేరుతో చేసే రాజకీయాల వెనుకల ఎవరి ప్రయోజనాలు దాగినయో తెలుసుకోకుండా భారత దేశ అభివృద్ధికి ప్రధానమైన వాళ్లు యువకులేనని అలాంటి యువకులు తప్పుదారి పడకుండా వాస్తవ చరిత్రలను తెలుసుకోవాలని అప్పుడే వారి జీవితాలతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది సమానంగా జీవిస్తారని అదే మనం మన పూర్వీకులకు ఇచ్చేటువంటి ఘనమైన నివాళులని అన్నారు.కింది కులస్తులకు చదువును చెప్పొద్దని రాళ్లతో దాడి చేసినటువంటి బ్రాహ్మణ వర్గానికి మళ్లీ చదువును చెప్పినటువంటి గొప్ప వ్యక్తులు జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే అని వీరి త్యాగం వల్లే నేడు అన్ని కులాలకు చదువు అందిందని కాబట్టి వారిని స్ఫూర్తిగా తీసుకోని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ఎన్ ఎస్ యు ఐ మాజీ కార్యదర్శి సాయి పంతుల, దళిత సంఘం నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట,తెలంగాణా కళాకారుడు మా పల్లె శంకర్,మహిళా సంఘం అధ్యక్షురాలి హైమావతి, రజిత రజక సంఘం నాయకులు విటల్, రాజు, సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీనివాస్ చారి నగేష్‌చారి, యాదవ సంఘం సత్యనారాయణ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, జానకిరామ్ నాయి బ్రాహ్మణ, నరసింహ ముదిరాజ్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, యువజన నాయకులు కీర్తి,సిపిఐ నాయకులు ఇమామ్, నరసయ్య, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే.



- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ..

మాడ్గుల ఏప్రిల్ 11 (వెలుతురు):

ప్రజా సమస్యలపై దేశంలో నిరంతరం పోరాడే నిజాయితీ గల ఉద్యమకారులు కమ్యూనిస్టులే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ అన్నాడు.ఈ మేరకు మాడ్గుల, ఆమనగల్ మండలాలకు చెందిన సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశం శనివారం మాల్ పట్టణ కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పార్టీ విధి విధానాలపై చర్చించారు.అదేవిధంగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన మొకురోజు క్రిష్ణమాచారి సిపిఐ పార్టీలో చేరగా సిపిఐ కార్యవర్గ సభ్యుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, శ్రీను, సూదిని రంగారెడ్డి, లక్ష్మణాచారి, శివ శంకర్, టి ప్రసాద్, టి యాదయ్య, పల్లేటి బుచ్చయ్య,రంగారెడ్డి జిల్లాలోని వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా

- బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఆధ్వర్యంలో

షాద్ నగర్ వెలుతురు ఏప్రిల్ 11:



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అధ్యర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనసేన సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జనసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రవంతి రాజ్, నియోజకవర్గం అధ్యక్షురాలు జక్కుల జలజ, నియోజకవర్గం అధ్యక్షులు గడ్డమిది రమేష్,రాములు, వెంకటయ్య టీచర్,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు స్ఫూర్తిదాయకం :




- శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి వెలుతురు ఏప్రిల్ 11:

కుల వ్యవస్థ నిర్మూలనకు, స్త్రీ విద్యకు పాటు పడిన సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు స్ఫూర్తిదాయకమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పూలే 199వ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీలో ఆయన చిత్రపటానికి సతీష్ రెడ్డి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ నాయుడు, కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మేకల మైఖేల్, ఫణీంద్రకుమార్, పొడుగు అప్పారావు, దేవ సహాయం, రంగస్వామి, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, బుచ్చి మల్లి, సుధాకర్ బాబు, వెంకటేశ్వరరావు, వనజ, విజయలక్ష్మి, జయలక్ష్మి, సరోజ, యమున, స్వాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురేష్‌నాగేశ్వరి ల వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్లమల్ల కృష్ణారెడ్డి



మర్రిగూడెం వెలుతురు ఏప్రిల్ 11:

మర్రిగూడెం విజయ గార్డెన్ లో జరిగిన మర్రిగూడెం మండలం ఇందుర్తి గ్రామం ఎరుకొండ నరేష్ మమత గార్ల ఆహ్వానం మేరకు (సురేష్ & నాగేశ్వరి) ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ నారాయణపురం మండల నాయకులు చాపల నరసింహ ముదిరాజ్ మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర జీవన్ కర్నాటి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# మహనీయులు ఆశయ సాదించాలి

- నిసంగి విద్యాసాగర్

భువనగిరి ఏప్రిల్, 11 (వెలుతురు న్యూస్):

భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నిసంగి విద్యా సాగర్ గారీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మహనీయులు ఆశయాలు సందించాలి అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ మెడబోయిన యాదగిరి, కార్యవర్గ సభ్యులు శ్రీ గడ్డం శ్రీనివాస్, గాదెపాక శంకర్,న్యాయవాదులు శ్రీ కుక్కదూవు సోమయ్య,గోద వెంకటేశ్వర్లు,g.బాబురావు,పడాల శ్రీనివాస్, బొమ్మ వెంకటేష్, బి . హరినాథ్, వివి గౌడ్, యాదయ్య, చంద్ర శేఖర్ రెడ్డి వెన్నెల,కూరపాటి సుకన్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ తెలంగాణ ఓరుగబెట్టింది ఏమి లేదు...

- రాష్ట్ర బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు
- పట్టుదల, ప్రజా నిబద్ధత కల్గిన వ్యక్తి ప్రశాంత్ రెడ్డి
- చట్టసభల్లోకి ప్రశాంత్ రెడ్డి అడుగు పెట్టాలి

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 11





: భారత రాష్ట్ర సమితి పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బొంగుళూరు ప్రమిదా గార్డెన్స్ లో కర్నాటి రమేష్ గౌడ్ అధ్యకతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు హాజరై మాట్లాడుతూ... ముందుగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ఎన్నో సేవలు అందించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ గెలిపించేందుకు యువ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి పట్టు విడవని విక్రమార్కుడి లాగా పోరాడి కేసీఆర్ కి విజయాన్ని అందించారని, రానున్న రోజుల్లో బంటి చట్టసభల్లోకి అడిగేటి విజయం సాధించాలన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఎలా ఉందో మనందరికీ తెలుసు రానున్న రోజుల్లో కేసీఆర్ ఎన్నికలు మాత్రమే ఉంటాయని, కాంగ్రెస్ పార్టీకి కాలం దగ్గర పడిందన్నారు. యువకులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను నిండా ముంచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28 నెలల పాలనలో ఢిల్లీకి పోవుడు వచ్చుడు తప్ప, తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకున్ని పోగొట్టుకున్నామని, రేవంత్ రెడ్డి పాలన ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న, ఒడ్డుకు వచ్చినపుడు వద్దు మల్లన్న అన్న విధంగా ఉందని, రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, బావ బామ్మర్దులు ఫ్యూచర్ సిటీ పేరుతో భూధంగాలు చేస్తున్నారని, ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల నిషేధిత భూములు ఉంటే నేడు కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో ఉందని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 సీట్లకు 13 సీట్లు బి ఆర్ ఎస్ పార్టీ గెలిస్తే ఓటమిని ఒప్పుకోకపోవడంతో మళ్లీ ఎన్నికలు పెట్టడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రంగారెడ్డి జిల్లాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రెండేండ్లుగా కాంగ్రెస్ పాలనలో చాలా అరాచకాలు చూసామని, ఎన్నికల్లో ఫార్మసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీ భూములు లాక్కునే పరిస్థితులు చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పతనానికి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నుండి బాట వేయడం జరిగిందన్నారు. మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీలో విజయం సాధించిన కౌన్సిలర్లను, అలాగే నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచులు వార్డు నెంబర్లను సన్మానించడానికి విచ్చేసిన కే టీ ఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ఇబ్రహీంపట్నం నుండి ఎలాంటి కార్యక్రమాలు చేసిన మీ వెన్ను వెంట ఉంటామన్నారు. రథసారధిలా మీరు ముందు ఉంటే మీ అడుగు జాడలలో మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో గెలిచిన మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డిని,కౌన్సిలర్లను, గ్రామాల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి,సత్తు వెంకటరమణారెడ్డి, ఒంగేటి లక్ష్మారెడ్డి,దండెం రామ్ రెడ్డి, పల్లె గోపాల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్,భాస్కర్ రెడ్డి,పాశ్చ బాషా,బహదూర్ నాయక్

నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రతి గ్రామం నుండి వార్డుల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అట్టడుగు వర్గాల అభివృద్దే సమాజ అభివృద్ధి అని గుర్తించిన మహాత్మా జ్యోతి బాపూలే

- మహాత్మా జ్యోతి బాపూలే గారికి భారత రత్న అవార్డు ప్రకటించాలి.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సంఘసంస్కర్త,సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని సామాన్య పూలు అమ్ముకునే కులంలో జన్మించిన పూలే ఒకరోజు తన స్నేహితుని ఇంట్లో జరిగిన పెళ్లికి హాజరైనప్పుడు కులం పేరుతో అతనికి జరిగిన అవమానం అతని జీవితాన్ని మలుపు తిప్పిందని అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా,దళితుల అభ్యున్నతి కోసం పోరాడారూ. విద్యుతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని మహిళలు చదువుకుంటే కుటుంబమంతా బాగుపడుతుందని స్వయంగా తన భార్య సావిత్రిబాయి పూలేకి విద్యాబుద్ధులు నేర్పించి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలలను పూణేలో 1848లో ప్రారంభించారు.మూడ నమ్మకాలను వ్యతిరేకించి వితంత్ పునర్వివాహాలను ప్రోత్సహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతే సమాజ అభివృద్ధి అని గుర్తించి సత్య శోధక్ సమాజం ఏర్పాటు చేసి అట్టడుగు వర్గాల అభివృద్ధికీ కృషి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కంపాటి రామకృష్ణ,తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, మాదిగ విద్యార్థి సంఘం నేత ఈరెంటి విజయ్ మాదిగ, సైదులు,ఈదయ్య ఉడుగు, ముపురి రవి ఓగోటి శేఖర్ సైదులు కృష్ణ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, కుల వ్యతిరేక పోరాట యోధుడు జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

- జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు
- కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

భువనగిరి ఏప్రిల్,11 (వెలుతురు న్యూస్ ):



అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక కులం ఎదగటం కాదు , అందరూ ఎదగాలని, అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. అలా అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మనందరం అమెరికా లాంటి పచ్చిమ దేశాల స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. సమాజంలో మార్పు జరగాలని అన్నారు. జ్యోతి రావు పూలే తన భార్యకు చదువు చెప్పి ఆమె ను టీచర్ గా తీర్చి దిద్దారు అని వివరించారు. టీచర్ గా తీర్చి దిద్దటమే కాదు ఆమె తో పాఠశాలను ఏర్పాటు చేయించి బడుగు బలహీన వర్గాలకు చదువు చెప్పించారని గుర్తు చేశారు.

# ప్రాక్టీకల్ పరిజ్ఞానంతో విద్యార్థులకు వాస్తవ పరిస్థితులపై అవగాహన

- ఇంపారడైస్ షాపింగ్ మాల్ యజమాని సిహెజ్. నర్సింహా సాగర్
- ఉపాధి బాటలో ఆరుట్ల విద్యార్థులు – వృత్తి విద్యలో భాగంగా సమ్మర్ ఇంటర్న్షిప్ విజయవంతం

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 11:



రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ మోడల్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వృత్తి విద్య (రిటైల్ ట్రేడ్) విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ ఇంటర్న్షిప్ కార్యక్రమం ఇంపారడైస్ షాపింగ్ మాల్ లో విజయవంతంగా పూర్తైంది .ఈ సందర్భంగా ఇంపారడైస్ షాపింగ్ మాల్ యజమాని సిహెజ్. నర్సింహా సాగర్ మాట్లాడుతూ.... విద్యార్థుల సమ్మర్ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో భాగంగా మొత్తం 15 మంది విద్యార్థులు 10 రోజులపాటు ఇంపారడైజ్ షాపింగ్ మాల్ ఇతర రిటైల్ సంస్థల్లో ప్రత్యక్ష శిక్షణ పొందారు.విద్యార్థులలో ప్రయోగత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు.ఈ శిక్షణలో కస్టమర్ హ్యాండ్లింగ్, బిల్లింగ్ విధానం, స్టాక్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ డిస్ప్లే, విక్రయ నైపుణ్యాలు వంటి ముఖ్యమైన అంశాలపై అనుభవాన్ని సంపాదించారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు వాస్తవ పని పరిస్థితులను అర్థం చేసుకుని, తమ సామర్థ్యాలను మెరుగు పరుచుకునే అవకాశం పొందారు.ఈ సమ్మర్ ఇంటర్న్షిప్ తో విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకునే స్థాయికి చేరుకుంటారని కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ వృత్తి విద్య ఉపాధ్యాయులు మెండు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.

విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ భవిష్యత్తు లక్ష్యాల వైపు ముందుకు సాగుతున్నారు.

ఇంత మంచి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందిస్తున్న జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ తెలంగాణ వొకేషనల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు,సమగ్ర శిక్ష విభాగానికి తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇలాంటి విలువైన అవకాశాన్ని కల్పించిన ఇంపారడైజ్ షాపింగ్ మాల్ ఛైర్మన్ చింతల నర్సింహని ప్రిన్సిపాల్, కోర్దినేటర్ అభిషేక్ రెడ్డి ,వృత్తి విద్య ఉపాధ్యాయులు మెండు రాజవర్ధన్ రెడ్డిలను విద్యార్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.


# కేర్ మోడల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



నల్లకుంట ఏప్రిల్ 11 ( వెలుతురు ):

నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ వినయ్ కుమార్ , పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆవుల రామ చందర్ ముఖ్య అతిథిగా పాల్గొని యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో నెత్తిపై టోపి ధరించి ఈ వేడుకల్లో నేత్రపర్వంగా పాల్గొన్నారు. కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థుల లో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని డాక్టర్ వినయ్ కుమార్ అభినందించారు. చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ విద్యను అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ మాట్లాడుతూ... తమ విద్యార్థులకు చదువుతో పాటు మానవత్వం , మంచితనం , పెద్దవారిని గౌరవించడంపై ప్రీతిరోజు అవగాహన కల్పిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు , టీచర్స్ కలిస్తేనే పిల్లలు అభివృద్ధి చెందుతారన్నారు. పిల్లలను ప్రోత్సహించి, మోటివేట్ చేస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , టీచర్స్ మాన్సీ జైన్ , రాధిక , వసంత , రమ్య , సభ , నిర్మల , తేజస్వినిలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసిన అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బషీర్ బాగ్ వెలుతురు 11 ఏప్రిల్ :

మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తాలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు, బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు మల్లి కార్జున్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడానికి తమ వంతు కృషి చేస్తామని, మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా విద్య అభ్యున్నతికి, నూరు శాతం అక్షరాస్యతకు తమ సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి చేసిన పోరాట ఫలితమే ఈరోజు దేశ అభివృద్ధికి చిహ్నం అని అన్నారు.

## 22000/ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ఏప్రిల్, 11 (వెలుతురు న్యూస్):**

22వ వార్డు పరిధిలోని ఇందిరానగర కి చెందిన బర్రె భారతమ్మ గతంలో అనారోగ్యంతో హాస్పటల్ లో చేరి వైద్య చేయించుకోవడం జరిగింది. దానికి సంబందించి ఈరోజు స్థానిక కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ద్వారా ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా వారికి 22000/ రూపాయల చెక్కు అందజేయడం జరిగింది.
దీనికి వారు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారికి కౌన్సిలర్ కి ధన్యవాదలు తెలపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు కూర వెంకటేష్, బుషపక భిక్షపతి, జాలిగం శివ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలోని జేతురం తండా రేషన్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్



**తుర్కపల్లి ఏప్రిల్, 11 (వెలుతురు న్యూస్):**

తుర్కపల్లి గ్రామపంచాయతీలో నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్*..., తను మాట్లాడుతూ గతంలో మేము ఉమ్మడి గ్రామపంచాయతీగా ములకలపల్లి లో రేషన్ బియ్యం తీసుకోవడం జరిగింది, జేతురం తండా నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ కావున గ్రామ పంచాయతీ పరిధిలో సంగ్య తండా, మామిడి కుంట తండా, ఈ మూడు తండా ప్రజలు ములకలపల్లికి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది, అందుకే అట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ గౌరవ ఎమ్మెల్యే బీర్లా ఐలన్న గారి దృష్టికి తీసుకు పోవడంతో నూతన రేషన్ షాప్ ను మంజూరు చేయడం జరిగింది, ప్రజలకు అందుబాటులో ఉంటుందని ,ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో *మాజీ ఎంపిటిసి ప్రతిభ రాజేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ మీట్య నాయక్, మాజీ సర్పంచ్ లలిత దేవేందర్ నాయక్, రేషన్ డీలర్ సర్వర్ నాయక్, వార్డు సభ్యులు బద్రు నాయక్, బద్రిబాయి, భాస్కర్, సందర్ నాయక్, దాసు, నాయక్,రమేష్,శంకర్, సుమన్, పవన్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిఆర్డిఏ పిడి చంద్రశేఖర్ రెడ్డి

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**



తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని అల్వాల,కొంపెల్లి, తిరుమలగిరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి ఆర్ డి ఎ పి డి చంద్ర శేఖర్ రెడ్డి పరిశీలించారు. ధాన్యపు రాశులను పరిశీలించి మార్కెట్లోకి ఎంతమంది రైతులు ధాన్యం తరలించారు అనేది రికార్డులు చూశారు అదేవిధంగా ఏవో తో మాట్లాడి ,మేచర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా సర్టిఫై చేయాలన్నారు. అదేవిధంగా తాలు లేకుండా తూర్పాల పట్టుకొని కేంద్రాలలో తేమ శాతం వచ్చే విధంగా చూసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు ధాన్యంలో ఎటువంటి పొరపాటు జరిగిన కొనడానికి ఆస్కారం ఉండదు కావున మిల్లు దగ్గరికి వెళ్లిన తర్వాత ఇబ్బంది పడవద్దని రైతులకు అవగాహన కల్పించారు. వీరి వెంట ఏపిఎం రాజేశ్వరి,సీసీ శేఖర్,ఐకెపి నిర్వాహకులు కలమ్మ, మాధవి,జ్యోతి,కామేశ్వరి,కనకమ్మ రైతులు కూడా ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఛాంపియన్ 2026 ప్రోగ్రాం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 ప్రోగ్రాం ను జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాను సారం రామన్నపేట పోలీస్ స్టేషన్ లో ఎన్ .వెంకటేశ్వర్లు, సిఐ సిఐ డి .నాగరాజ్ రామన్నపేట మరియు ఎస్సై రామన్నపేట అద్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల సర్పంచ్ లు అందరి తో మాట్లాడి రామన్నపేట మండలం లో ఉన్న అన్ని గ్రామం ల రోడ్డు, మలుపుల దగ్గర సైన్ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ, గుంతలను పుడ్చాలని మరియు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చట్లను తొలగించాలని మరియు వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్ లకు మరియు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రోడ్ సెఫ్టి గురించి అవగాహనా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమం లో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని తప్పకుండ హేల్మెంట్ దరించి ఉండాలని అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, అర్ సి మరియు ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు తెలియజేసినారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణంతకం అని ప్రజలకు తెలియజేసినారు, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని మరియు ఏవరైనా ఇచ్చినట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తిసుకోనబడును. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని మరెందరో ప్రాణాలు కోల్పోయారని తెలియజేసినారు. ఇట్లు, ఎస్సై డి.నాగరాజు సీఐ ఎన్ వెంకటేశ్వర్లు రామన్నపేట.

## జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవము

**భువనగిరి ఏప్రిల్, 11(వెలుతురు న్యూస్):**




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి ప్రభుత్వ ఇంటర్ కళాశాల ఎదురుగా భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా మాజీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ప్రస్తుత యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీ మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కార్యక్రమానికి పూర్వ ఎన్ ఎస్ యు ఐ నాయకులు డి రాములు ప్రమోద్ కుమార్ మున్సిపల్ చైర్మన్ శ్రీ తంగాలపల్లి శ్రీవాణి రవికుమార్ గారు బర్రె జాంగిర్ పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ లో ఎంతోమంది యువకులు విద్యార్థి రాజకీయాల లో క్రియాశీలకంగా పనిచేసే విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకొని ఇప్పుడు రాష్ట్రంలో దేశంలో వివిధ హోదాలలో ఎంతో మంది నాయకులు ఎన్ ఎస్ యు ఐ లో పనిచేసిన వాళ్లే ఉన్నారని అన్నారు చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన భారత జాతీయ విద్యార్థి సంఘం ఆకర్షితులై ఈ ప్రాంతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నల్లగొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చే విధంగా ఇక్కడి ఎన్ ఎస్ యు ఐ నాయకులు పని చేశారని వాళ్లు చేసిన సేవలు ఏనాటికి ఈ ప్రాంత ప్రజలు మరువలేరని అన్నారు నేటి యువకులు కూడా నిరంతరం విద్యార్థి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కళాశాల వెళ్లి వివరించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి జిల్లాకు ప్రతి అసెంబ్లీకి హెడ్ క్వార్టర్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి అందరికీ నాణ్యమైన విద్య అందించడం కోసం ఒకే దగ్గర అన్ని రకాల సదుపాయాలను కల్పించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం అర్హనీయమని అన్నారు రానున్న రోజుల్లో బావి భారత ప్రధాని గా రాహుల్ గాంధీ గారిని చేయడం కోసం NSUI నాయకులు అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ మచ్చ నరసింహ కృష్ణారెడ్డి పడిగల కూర శివ ప్రదీప్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లపల్లి వినయ్ భువనగిరి మండల అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్ భువనగిరి పట్టణ అధ్యక్షుడు నరముల కార్తీక్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షుడు జింగిటి వరుణ్ పట్టణ కార్యదర్శి మహమ్మద్ హాసన్ నాయకులు అసద్ దుర్గాప్రసాద్ శివ సాయి జియా జలీల్ మురళి ఆబేద్ నాయకులు పాల్గొన్నారు

## కాలుష్యం పొగతో నింపేసిన కేబుల్ వైర్ కంపెని

**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్, 11 (వెలుతురు న్యూస్ ):**




భూదాన్ పోచంపల్లి పట్టణంలోని నారాయణ గిరి రోడ్డు మధ్యలో ఉన్న కేబుల్ వైర్ కంపెనీ యజమాన్యం వ్యర్థ పదార్థాలను వేద స్వేచ్ఛగా విచ్చలవిడిగా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంది ఆ కేబుల్ వైర్ కంపెనీ యజమాన్యం పై చర్య తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా కోశాధికారి పగడాల శివ డిమాండ్ చేశారు.
శనివారం రోజున కేబుల్ వైర్ కంపెనీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ww
ఈ సందర్భంగా కుమార్ ,శివ మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి పట్టణంలోని పర్యావరణాన్ని మొత్తం కాలుష్యం నాశనం చేస్తున్నప్పటికీ కంపెనీ పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం మూలంగానే పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు.

**అక్కడ ఇటుక బట్టీల కార్మికులు చిన్నపిల్లలు భయాందోళన గురయ్యారు.**

అక్కడి ప్రజలు ఆకాశంలోని పక్షులు ఆవులు గొర్రెలు జీవరాసులు కాలుష్యానికి బలైపోతున్నాయి తక్షణమే ఆ కంపెనీ యాజమాన్యం పై చట్టపరమైన చర్య తీసుకుని ఆ కంపెనీ గుర్తింపు రద్దు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పి వై ఎల్ పట్టణ నాయకులు గౌరుగంటి ముత్యాలు, పోతగల నరసింహ, కొత్త బాబు, పెద్దల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## శివగల్ల జ్ఞానేశ్వర్ భౌతిక దేహానికి పూలమాలేసి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

- **పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**



గ్రామం ఇంద్రపాలనగరం అనారోగ్యం తో అకాల మరణం చెందిన శివగల్ల జ్ఞానేశ్వర్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆకుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చి తమ ప్రగాఢ సానుభూతి ని తెలియచేసి 10000/ (పదివేల రూపాయలు ) తక్షణ ఆర్థిక సహాయం అందించిన
**సర్పంచ్ గర్దాస్ విక్రమ్**
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, వరికుప్పల స్వామి మందడి విధ్యాసాగర్ రెడ్డి,ఈర్లపల్లి మల్లయ్య, కాటపల్లి యాదయ్య, మంటి లింగస్వామి , రవ్వ నర్సింహా, సింగణబోయిన జంగయ్య,మంటి రమేష్, నిమ్మగడ్డ పద్మారావ్, కంబాలపల్లి శ్రీశైలం, నల్ల రామస్వామి, రాధారపు మల్లేశం ,గర్దాస్ వెంకటేష్, గోళ్లేపల్లి యాదయ్య, ఈర్లపల్లి రమేష్ ,చిన్నపాక సురేష్, జిట్టబోయిన వెంకటేష్, బోనగిరి సంజీవ, కొమ్మగోని సంజీవ, సింగణబోయిన మల్లేష్, కాటపల్లి మహేష్, నల్ల భాస్కర్, బొల్ల నర్సింహా, బొల్ల మచ్చి, నీరుడు వెంకటేష్, గునిగంటి రామలింగం, మంటి బిక్షపతి ,కొంగరి నర్సింహా, మాధం నగేష్, నీరుడు నరేష్, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి, మండల కృష్ణ, మంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల లాస్ట్ వర్కింగ్ డే

- **ఆనందంతో ముగిసిన పదవ తరగతి విద్యార్థుల చివరి రోజు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రామన్నపేట నందు పదవ తరగతి విద్యార్థులు తమ జీవితంలో చివరి వర్కింగ్ డేకు హాజరై సోమవారం రోజు పదవ తరగతి సోషల్ ఎగ్జామ్ కి ప్రిపరేషన్ కావడం జరిగింది. గత మూడు సంవత్సరాల ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ జీవితంలో చివరి వర్కింగ్ డే ను ఆనందంగా జరిపినారు. జీవితంలో తమ మొట్టమొదటి బోర్డ్ ఎగ్జామ్స్ రాస్తున్న అనుభవాలను వారు గుర్తుకు చేసుకుంటూ వారి యొక్క టీచర్ల జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఒకరికి ఒకరు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్ స్వరూప రాణి మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితానికి తొలిమెట్టు అని విద్యార్థులు వారి తల్లిదండ్రుల పేరును వారి ఉపాధ్యాయుల పేరును గుర్తించుకొని తమ భవిష్యత్తు చాలా ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపినారు.

## రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శోభనాద్రిపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు సన్మానం....

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**



రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శోభనాధపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు శాలువాతో సన్మానం చేసినారు. నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ , ప్రజా ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు, యువకులు, విద్యావేత్తలు అందరం కలిసి నియోజకవర్గం సాధించుకోవాలనే ఆలోచనతో ముందుగా సర్పంచ్లకు సన్మానం చేస్తూ వారి సహాయ సహకారాలు ఉండాలని ఈరోజు శోభనాద్రిపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ కు, మాజీ డి .ఈ బొడ్డు సురేందర్ కు, సన్మానం చేయడం జరిగింది. నియోజకవర్గం ఏర్పడడం నియోజకవర్గ అభివృద్ధి అందరికీ అవసరమని , ప్రతి ఒక్కరూ నియోజకవర్గ సాధనకు కృషి చేయాలని, అందరం కలిసి, డీలిమిటేషన్ కమిటీని, కేంద్ర మంత్రులను ,రాష్ట్ర ఎంపీ ,మంత్రులను కలిసి అదేవిధంగా మన మండలం లోని అన్ని వర్గాల వారం కలిసికట్టుగా ఉండి , ఉద్యమించి, మన మండల అభివృద్ధికి ,నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేయాలని వారు విన్నవించారు... సన్మానం చేసిన వారిలో సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శి ఎండి ఫజల్, సాధన సమితి సలహాదారులు గంగాపురం యాదయ్య, ఉపాధ్యక్షులు కూనూరు కృష్ణ, బొడ్డు శంకరయ్య రచ్చ యాదగిరి, ఎండి ఇమామ్ సాహెబ్, గంగాపురం వెంకటయ్య దండుగుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గ సాధనకై రణము చేద్దాం



- **రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ప్రచార కార్యదర్శి జెట్టి శివ ప్రసాద్ యాదవ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 11:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని ఒక నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట ను నియోజకవర్గం తొలిగించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ ఉన్న ప్రజలు అనేక పరిపాలనా, అభివృద్ధి సమస్యలను, ఎదుర్కొంటున్నారు. మా ప్రధాన సమస్యలు: ప్రస్తుత నియోజకవర్గ కేంద్రాలు దూరంగా ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు అభివృద్ధి అసమానంగా జరగడం ప్రజలకు సరైన ప్రతినిధిత్వం లేకపోవడం

**గ్రామీణ ప్రాంతాల అవసరాలు పట్టించుకోబడకపోవడం**

మా డిమాండ్: రామన్నపేట ప్రాంతానికి ప్రత్యేక శాసనసభ నియోజకవర్గాన్ని పునరుద్ధరించి, ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించాలని కోరుతున్నాము. రామన్నపేట నియోజకవర్గం సాధనకు ప్రతి ఒక్కరు సైనికునిగా, యువత, విద్యార్థులు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమం లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము.

## ధాన్యం కొనుగోలు కేంద్రాం ప్రారంభం



- ***ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**గుండాల ఏప్రిల్ 11(వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల అంబాల గుండాల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని దళారులకు అమ్మి నష్టపోవద్దని అన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. రైతు భరోసా, ధాన్యానికి బోనస్, రైతు పరికరాలకు సబ్సిడీ, రైతు రుణమాఫీ లాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమలా వెంకటేశ్వర్లు, గుండాల సర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, అండం సంజీవరెడ్డి ,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి,మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సూరజ్ కుమార్, సీఈఓ నాగయ్య,మండల గ్రామాల సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఆసుపత్రిలో 'డిఅడిక్షన్' సేవలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



- **వ్యసనాలను వీడండి - నవ సమాజాన్ని నిర్మించండి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 11**

మనిషి జీవితం ప్రకృతి ప్రసాదించిన ఒక అమూల్యమైన వరం. కానీ, ఆ క్షణికానందం ఇచ్చే మత్తు పదార్థాల మాయలో పడి ఎందరో తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు. అని కామారెడ్డి జిల్లా ఎస్ పి అన్నారు.ఒక వ్యక్తి వ్యసనానికి బానిసలైతే అది కేవలం వారి సమస్య మాత్రమే కాదు.. ఆ కుటుంబం మొత్తం చీకట్లోకి నెట్టబడుతుంది, సమాజం తన శక్తిని కోల్పోతుంది. ఇలాంటి కష్టాల్లో ఉన్న వారికి ఆశాదీపంలా నిలిచి, వారిలో పరివర్తన తీసుకువచ్చి, తిరిగి సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లా కేంద్రంలో 'డిఅడిక్షన్' సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మత్తు కోరల్లో చిక్కుకున్న వారు ఆ చీకటిని వీడి, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, సమాజంలోని ప్రతి పౌరుడు ఈ మార్పులో తోడుగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగం పిలుపునిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డిఅడిక్షన్ (వ్యసన విముక్తి) కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం మరియు వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలైన వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, వారిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు డ్రగ్స్ లేని స్వచ్ఛమైన సమాజాన్ని అందించడమే ప్రభుత్వ మరియు పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో అమలువుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తున్నామని, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ మరియు గంజాయి వంటి మహమ్మారుల వల్ల కేవలం తీసుకునే వారే కాకుండా, సమాజం మొత్తం ప్రభావితమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, పాఠశాలలు మరియు బహిరంగ ప్రదేశాల్లో భద్రత కరువవుతోందని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఈగల్ టీమ్' గురించి వివరిస్తూ, ప్రజల నుండి వచ్చే సమాచారం ఈ పోరాటంలో అత్యంత కీలకమని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోవని, సామాన్య ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ముఖ్యంగా రెండో అంతస్తులో డిఅడిక్షన్ సెంటర్ కోసం ప్రత్యేక వార్డును కేటాయించడం, సైకియాట్రిస్ట్ డాక్టర్ వివేక్ కుమార్ గారి పర్యవేక్షణలో చికిత్స అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది రోగుల ప్రవర్తనను గమనిస్తూ, వారికి మానసిక ధైర్యాన్ని అందించి వ్యసనాల నుండి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ మరియు గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములమవుతామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ ప్రజల్లో మరియు అధికారుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ యాదగిరి , ఆర్.ఎం.ఓ , డాక్టర్ రవీందర్ గౌడ్ , సైకియాట్రిస్ట్ డాక్టర్ వివేక్ కుమార్, పట్టణ ఎస్.హెచ్.ఓ నరహరి. మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది..

- **ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ జి**

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 11:**

హిందువుల ఐక్యత , జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది లాంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ జి అన్నారు. తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి ఉప మండలం , శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండలో హిందూ సమ్మేళనం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక బలపరిస్థితికి అత్యంత ఆవశ్యకమన్నారు. కుల, ప్రాంతీయ విభేదాలను విస్మరించి, హిందువులందరూ ఒకే కుటుంబం గా భావించి, హిందూ ధర్మం , ఆధ్యాత్మిక విలువలు , సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాల అవుతుందని , వందేళ్లు ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం, మాతృభూమి సేవ కోసం , హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందన్నారు. వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ,




కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు.జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముక్ తిపర్తి రమాదేవి , వేద పండితులు, పురోహితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ,, సంకసానంద సరస్వతి స్వామి జీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థో వైద్యులు శ్రీనివాస్ , సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు ఖండ కర్యవహ కుమార్, ఖండ కార్యకారిణి, ఉప మండల ప్రముఖులు, మర్క హరికృష్ణగౌడ్ , డి. ప్రదీప్ , ఉత్సవ సమితి బాధ్యులు లతోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ ఉప మండలం హిందూ సమ్మేళనం ఈనెల 18 న

- **శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీ ఏర్పాటు...ఆహ్వాన పత్రిక, గోడ ప్రతి ఆవిష్కరణ**

**తిమ్మాపూర్ వెలుతురు ఏప్రిల్ 11:**

తిమ్మాపూర్ ఉప మండలం (అలుగునూరు, మహాత్మ నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి ) గ్రామాల హిందూ సమ్మేళనం ఈనెల 18వ తేదీ, శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ పరిధిలోగల శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం , అంగారిక టౌన్ షిప్ వద్ద నిర్వహించనున్నారు. హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ సమితి అధ్యక్షులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యదర్శిగా రామగుడు సంపత్, ఉపాధ్యక్షులుగా ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్ , వంగల అంజిరెడ్డి , తుర్తి సంతోష్ , అలువాల మనోజ్ , రామిడి మహేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి , నాంపల్లి సత్యం , కొమ్మెర రామిరెడ్డి, కోశాధికారిగా దుర్శెటి మురళి, ప్రచార కార్యదర్శిగా కొట్టాల శ్రీనివాస్ , ఉప కార్యదర్శులుగా బట్టు కర్ణాకర్, వేల్పుల నరేష్, జక్కుల కుమారస్వామి , రోడ్డ మహేష్ , , గంగు లక్ష్మణ్, ఓంకార్ , నాంపల్లి రమణ , ఓద్నాల రాములు, ప్రోగ్రాం



కోఆర్డినేటర్స్ నేదునూరి ప్రసాద్, కొత్తూరి శ్రీనివాస్, కడార్ల శ్రీనివాస్ , చిందం అంజి , ఈనుగొండ అశోక్ రెడ్డి , ఎడ్ల భూమిరెడ్డి, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి , గడ్డం అరుణ్ ,శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గడప శేఖర్ , వినయ్ , సర్వేష్ , మధు , బాలరాజు ,జాప శ్రీనివాస్ రెడ్డి, వకుకలాభరణం శ్రీధర్ , జక్కుల అనిల్ , కడాల శ్రీను , జంగపల్లి నరసయ్య, దుర్శెట్టి అజయ్ , ఎడ్ల అంజిరెడ్డి, పొన్నాల తిరుపతి, బుట్టి వెంకటేష్ , ఎలుక మురళి , కుంట మల్ల ప్రేమ్ చంద్, కురాకుల స్వామి , ఎడ్ల జోగి రెడ్డి , వేల్పుల రవి , సంతోష్ రెడ్డి, సంపత్ రెడ్డి, సతీష్, వీరేందర్ , రాజేందర్ , లక్ష్మయ్య, కుమారస్వామి, లక్ష్మణ్ , వెల్డి అజయ్ , వెంకట్ , రోడ్డ శ్రీకాంత్, పుప్పాల సురేష్, ఎదలాపురం జగదీశ్వరి, ఆవుల కీర్తి , పొలం మల్లేష్, కొమ్మెర వెంకట్ రెడ్డి , వేల్పుల పద్మ, అలువాల వెంకటేష్ , తరుణ్ , వేణు చరణ్ , సుశాంత్ , ఆదిత్య , సాయికుమార్ , సాయి మణితేజ్ , రోడ్డ అశ్రిత్ , సుద్దాల సతీష్ , శ్రీకాంత్, ఓడ్నాల పూర్ణచందర్, గడ్డం లక్ష్మణ్ , గోలి కృష్ణారెడ్డి , వెల్డి విజయ్ , సారదండ్ల శ్రీనివాస్ రెడ్డి , సిద్ధ చిరంజీవి , ఓదేలు, దీపికలతోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా 8 గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్లు , పూజారులతో హిందూ సమ్మేళన పూర్తి కమిటీని శనివారం రోజున ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు మాట్లాడుతూ హిందూ సమాజం నేడు కులం, వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఉండకుండా , ఐకమత్యంతో ముందుకు కొనసాగాలనే ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని




తెలిపారు. హిందూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని , సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ కార్యక్రమాలు సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి లను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 18 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూబంధువులందరూ కుటుంబం తో సహా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బీసీ జేఏసీ పేరుతో దందా? వసూళ్లు,

- **సెటిల్మెంట్లపై కఠిన చర్యలు తీసుకోండి**
- ** టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్....**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో బీసీ జేఏసీ పేరుతో కొంతమంది వ్యక్తులు అక్రమ వసూళ్లు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్ తీవ్రంగా ఆరోపించారు. నీతి, నిజాయితీతో పని చేయాల్సిన కొందరు నాయకులు సంఘాల పేరుతో ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇటీవల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొంతమంది కలిసి బీసీ జేఏసీ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ, బీసీల అభివృద్ధి కోసం ఎలాంటి కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. ఈ సంఘానికి చట్టబద్ధ గుర్తింపు లేకపోవడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సంఘంలో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు నియోజకవర్గంలో అక్రమ వసూళ్లు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలపై ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీలు కూడా హెచ్చరికలు జారీ చేశాయని చెప్పారు. అయినప్పటికీ పరిస్థితి మారకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. బీసీల కోసం నిజాయితీగా పనిచేస్తున్న నాయకులపై అపవాదులు మోపడం, వారి పేరును చెడగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని జ్యోతి పండాల్ మండిపడ్డారు. ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ బీసీల హక్కుల కోసం పోరాడుతున్న నాయకత్వాన్ని దెబ్బతీయడానికి కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సంఘాల పేరుతో వచ్చే వ్యక్తులను నమ్మేముందు వారి విశ్వసనీయతను పరిశీలించాలని సూచించారు. అక్రమ వసూళ్లు, బెదిరింపులకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:**

ఆధునిక భారతదేశానికి సామాజిక విప్లవ పితామహుడిగా గుర్తింపు పొందిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఎమ్మార్పియస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే దేశ ప్రజలందరినీ తన సొంత పిల్లలుగా భావించిన మహనీయుడని కొనియాడారు. త్యాగం, అనురాగానికి ప్రతిరూపమైన పూలే దంపతుల కృషి వల్లే సమాజంలో విద్యా విస్తరణ, చైతన్యం పెరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, కులవ్యవస్థ నిర్మూలనకు, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం




చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు.

మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని భావించిన పూలే, దేశంలో తొలి బాలికల పాఠశాల స్థాపించి స్త్రీ విద్యకు మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు. అలాగే సత్యశోధక సమాజ్‌ను స్థాపించి సామాజిక అన్యాయాలపై ప్రశ్నించే వేదికగా తీర్చిదిద్దారని వివరించారు. అందుకే ప్రజలు ఆయనను "మహాత్మా"గా గౌరవించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ (ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు), నిర్మల్ (మొగుడంపల్లి మండల ఇంచార్జి), ఆగస్టిన్, మనోజ్, అజయ్, కిట్టు, సుకుమార్, మహేందర్, డేనియల్ రాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

- **– విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం...**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:**

సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వై. నరోత్తం మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. దళితులు, మహిళల హక్కుల కోసం




చేసిన సేవలు యుగయుగాల పాటు గుర్తుండిపోతాయని తెలిపారు.

జహీరాబాద్ పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. అలాంటి మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, నాయకులు శివకుమార్, యస్. గోపాల్, జి. మల్లేశం, చెంగల్ జైపాల్, పెంటన్న, ప్రేమ్ కుమార్, విరా స్వామి, గఫార్, పవన్ రాథోడ్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు




- **తెలిపిన సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:**

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని దస్పల్ల హోటల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నరేందర్ రెడ్డిని పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అవసరాలను బలంగా ప్రస్తావించి ప్రజల ఆశలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

వేం నరేందర్ రెడ్డి కూడా అందించిన శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాజ్యసభ వేదికగా తెలంగాణ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొని నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# పార్టీ నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- **గొల్ల శ్రీనివాస్, మహమ్మద్ లతీఫ్‌లపై సస్పెన్షన్ ఆర్డర్...**
- **టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జ్యోతి పడాల్....**

**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 11:**

టీఆర్పీ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో అట్టడుగు వర్గాలు, బీసీలు, బీద ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక సిద్ధాంతాలతో పార్టీ స్థాపించబడిన విషయం తెలిసిందే. అనేక అడ్డంకులు, దాడులను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి జరుగుతోంది. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తూ, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా కార్యకర్తల ముందే వ్యాఖ్యలు చేయడం, విరుద్ధ చర్యలకు పాల్పడటం గమనించబడింది.

దీనిని తీవ్రంగా పరిగణించిన పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణ చర్యల్లో భాగంగా గుడ్పల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాస్, మహమ్మద్ లతీఫ్‌లను టీఆర్పీ పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జ్యోతి పడాల్ తెలిపారు.

ఇప్పటి నుండి వీరికి టీఆర్పీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పార్టీ విలువలు, నియమాలను కాపాడే దిశగా ఇటువంటి చర్యలు కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు.

## శ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి విరాళం



**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 11:**

చిట్యాల మండలం
వనిపాకల గ్రామంలో ఏప్రిల్ 20, మరియు 21,తేదీలలో జరగబోయే శ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ కళ్యాణం కార్యక్రమానికి దుబ్బ పార్వతమ్మ-గోపాల్ దంపతులు రూ.20,116/ రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి దాతృత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడి ఎల్లయ్య, బర్రె నర్సింహ, బర్రె బిక్షం, , మేడి లింగయ్య, మేడి ఉపేందర్, బర్రె వెంకన్న, మేడి గోపాల్ వారితో పాటు దుబ్బ రవికుమార్ బోయ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 11:**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు.
నార్కెట్ పల్లి మండలం యడవల్లి గ్రామానికి చెందిన కొప్పు గోపమ్మ అనారోగ్యంతో మరణించగా, వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా నార్కెట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన మేడబోయిన ఇట్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అలాగే కేతపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన కలంచర్ల జానయ్య మృతి చెందగా, వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 11:**

నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జేర్రిపోతుల భరత్ కుమార్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి, టెంకాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భరత్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో దళితబహుజనోద్ధరణ కోసం పూలే జీవితాంతం చేసిన కృషి భారత సమాజంలో విప్లవాత్మక మార్పులకు దారితీసిందని అన్నారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడిగా పూలే నిలిచారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, స్థానిక పెద్దలు, గ్రామ పంచాయతీ అధికారి సి.హెచ్. రవికుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



**మోత్కూర్, ఏప్రిల్ 11,(వెలుతురు న్యూస్ ):**

అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి, మహిళా విద్యకు పాటుపడిన మహాత్మా జ్యోతిరావు పూలే 119వ జయంతి వేడుకలను మోత్కూరు తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జరిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్.ఐ. సుమన్ జూనియర్ అసిస్టెంట్ నరసింహ, గ్రామ పలనాధికారి జగన్, నరసింహ, మత్స్యగిరి పాల్గొన్నారు.

## కామారెడ్డి లో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఏప్రిల్ 11**





కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు.
వారు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.
అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అధికారులు, నాయకులు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 11:**



శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి కేషు రాం, బిసి సంఘం నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని కార్యక్రమంలో పాల్గొన్న బి.సి. సంక్షేమ శాఖ అధికారి, సంఘాల నాయకులు అన్నారు.
ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి కేషు రామ్, రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి మలేష్ యాదవ్, పీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, రంగారెడ్డి జిల్లా బీసీ ఫ్రంట్ అధ్యక్షులు కే కృష్ణ యాదవ్, జంగయ్య, బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి.



**మోత్కూర్, ఏప్రిల్ 11, (వెలుతురు న్యూస్):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యా ప్రోత్సాహానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబు రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన్ స్వామి, నల్ల మధు, బీసీ సెల్ మండల అధ్యక్షులు పానుగుల్ల విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్‌లు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, నాయకులు గుటి దేవా, కూరెళ్ల పరమేష్, మోరిగాల శ్రీనివాస్, చేతరాశి వెంకన్న, అన్నందాసు విద్యసాగర్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, మోరిగాల వెంకన్న, చుక్క అశోక్, కూరెళ్ల రమేష్, బందేల శ్రీను, పొన్నెబోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి.

**మోత్కూర్, ఏప్రిల్ 11 (వెలుతురు న్యూస్):**



మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో అరపోసి గత పదిహేను రోజులుగా కొనుగోలు కోసం రైతులు ఎదురు చూస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.శనివారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, రైతులు కోతలు పూర్తిచేసుకుని ధాన్యాన్ని కల్లాల్లో పోసి కొనుగోలు కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఆలస్యం చేయడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.మండలంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2389 ఉండగా, ప్రైవేటు వ్యాపారులు రూ.1600 నుంచి 1800 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అదనంగా హమాలీ చార్జీల పేరిట రూ.100 వరకు కోత విధించడంతో రైతులకు కేవలం రూ.1500 నుంచి 1600 మాత్రమే అందుతున్నాయని అన్నారు.రైతులు దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం వెంటనే గ్రామాల్లో సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి, మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సైదులు, రైతులు ముక్కాముల మచ్చగిరి, బద్దం లక్ష్మా రెడ్డి, ముక్కాముల శ్రీశైలం, ముక్కాముల రేణుక తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



- **మోత్కూర్, ఏప్రిల్ 11,(వెలుతురు న్యూస్ ):**

బిజెపి మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను జరిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కుల వ్యవస్థ, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు అని, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని గ్రహించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి ఆమె ద్వారా మహిళలకు పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య , జిల్లా నాయకులుగౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులుచేకూరి మల్లేశం, జినుకల దశరథ, పోల్కం శివ, నరుకుడు బిందెల శ్రీను, వారాల సందీప్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి పాఠశాలలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్. ఏప్రిల్ 11:**




మండల కేంద్రంలోని స్థానిక పియంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఇంచార్జి హెడ్ మాస్టర్ అమృత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పూలే తన భార్య సావిత్రిబాయి తో కలిసి, కుల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి, మహిళా విద్యను ప్రోత్సహించడానికి అదేవిదంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారు. అన్నారు ఆయన 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి సాంప్రదాయ కట్టుబాట్లను బద్దలు కొట్టారు.అన్నారు సమాన హక్కులు, సామాజిక న్యాయం మరియు నిమ్న కులాల విముక్తి కోసం పోరాడటానికి 1873లో సత్య అన్వేషకుల సంఘం"ను స్థాపించిన సమానత్వ సమర్థకుడు అన్నారు ఆయన అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించి, అప్పటికి అమలులో ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు.అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జార్జ్ రాములు సరోజినీ దేవి గౌసియా సాయిబాబా లక్ష్మిరం మంజుల పద్మ కుమారస్వామి స్వర్ణరేఖ అభినయ అటెండర్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 11:**



నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో బస్సు డిపో సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చిరుమర్తి యాదయ్య, బోయపల్లి శ్రీను, కమ్మంపాటి రాములు, లింగాల యాదయ్య,అందోజు మహేందర్, చెన్నారపు సత్తయ్య, బిముడు వెంకన్న, మేడబోయిన శ్రీను, చింతపల్లి బయ్యాన్న, కొప్పు శ్రవణ్, అమనగంటి ఐలయ్య, చింత సైదులు, చిరుమర్తి సైదులు, బోడ యల్లయ్య, అదిమల్ల నర్సింహ, మాదాసు నరేష్, మాదాసు నర్సింహ, అల్లే పరమేష్, కొప్పు నర్సింహ, బుర్రి ఎల్లేష్, మంద గిరి, వడ్డేపల్లి నాగరాజు, చింత లక్ష్మణ్, బందెల బిక్షం, చారి కృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చక్కెర స్థాయి అదుపులోకి తెచ్చే డ్రై ఫ్రూట్స్..! ఆలస్యం ఎందుకు కొనేయండి..



ప్రస్తుతం మన దేశంలో ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్న వ్యాధి ఏదైనా ఉందంటే అది డయాబెటిస్ వ్యాధి.. దీనిని షుగర్ వ్యాధి అని, మధుమేహం అని కూడా అంటారు. భారత్ లో దాదాపు 9 కోట్ల మంది మధుమేహం బాధితులు ఉన్నారు. అయితే డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల బ్లడ్ లో చక్కెర లెవల్స్ స్థిరీకరించడంలో సహాయపడతాయని వైద్యులు తెలుపుతున్నారు. చాలా డ్రై ఫ్రూట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిని తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెరుగుతాయి. సరైన మోతాదులో తీసుకుంటే, ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి తింటే ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ తెలిపిన ప్రకారం.. గింజలు, విత్తనాలు వంటి ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల గ్లైసెమిక్ నియంత్రణలో గణనీయమైన మెరుగుదల ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచడానికి సహాయపడే ఆ అద్భుతమైన డ్రై ఫ్రూట్స్ ఏవో ఇక్కడ చూడండి.

***వాల్ నట్స్**

ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే వాల్ నట్స్.. ఇన్సులిన్ నిరోధకతకు ప్రధాన కారణమైన వాపును తగ్గిస్తాయి. వీటి జీఐ కూడా తక్కువగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ ఇవి ముందుంటాయి, ఇది షుగర్ వ్యాధి ఉన్నవారికి చాలా ముఖ్యం.

***పిస్తా**

వాస్తవానికి పిస్తాపప్పులను రెగ్యులర్ గా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయని అనేక పరిశోధనల్లో తేలింది. సమతుల్య ఆహారంలో పిస్తాపప్పులను చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తగ్గుతుందని, ఇన్సులిన్ స్థాయిలు మెరుగుపడతాయని ఓ అధ్యయనంలో తేలింది.

***ఎండుద్రాక్ష**

ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిలో ఫైబర్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి గ్లూకోజ్ జీవక్రియకు సపోర్ట్ చేస్తాయి. పరిశోధనల ప్రకారం ఎండుద్రాక్షలను మితంగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా పెరగవు.

***బాదం**

బాదంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, ఫైబర్ మాత్రం పుష్కలంగా ఉంటాయి. పలు అధ్యయనాల ప్రకారం బాదంపప్పు.. భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరగకుండా అడ్డుకుంటుంది. అంతేకాకుండా బాదంని దీర్ఘకాలికంగా తీసుకుంటే ఇన్సులిన్ సెన్సిటివిటీ కూడా మెరుగుపడుతుందని అధ్యయనాల్లో తేలింది.

***జీడిపప్పు**

ఇతర గింజలతో పోలిస్తే జీడిపప్పులో కొంచెం ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ.. వీటిలో ఉండే మెగ్నీషియం, మోనో శాచురేటెడ్ కొవ్వులు మితంగా తీసుకుంటే రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. కాబట్టి జీడిపప్పుని కొద్దిగానే తినాలి.

***ఖర్జూరం**

సాధారణంగా ఖర్జూరాలు తీపిగా ఉంటాయి కానీ వాటి GI మీడియంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒకసారికి 12 ఖర్జూరాలు వంటి చిన్న మొత్తంలో తింటే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా శక్తిని, పోషకాలను అందిస్తాయి. వీటిని గింజలతో కలిపి తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుంది.

***అంజీర్**

ఎండిన అంజీర్ పండ్లు ఫైబర్ గొప్ప మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే సహజ సమ్మేళనాలు కూడా ఉంటాయి.



# అంబలి.. ఆరోగ్యం..!





ఈ వేసవిలో ఎండలు దంచికొడుతున్నాయి. బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. ఈ ఉష్ణాన్ని తట్టుకోవాలంటే శరీరానికి చలువ చేసే ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. అలాంటి ఆహారాల్లో ముందుగా గుర్తొచ్చేది రాగి అంబలి. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఇచ్చే సాధారణమైన, ఆరోగ్యానికి మేలు చేసే పానీయంగా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా డయాబెటిస్, అధిక రక్తపోటు ఉన్నవారు, బరువు తగ్గాలనుకునే వారు ఈ రాగి జావను రోజూ తీసుకుంటే విశేష ప్రయోజనాలు పొందవచ్చు. అలాగే.. వేసవిలో తినటానికి సరైన ఆహారం ఇది. ఇది తినడం వలన శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకం నివారిస్తుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నిలుపుతుంది. అయితే ఈ రాగి అంబలి ఎలా చేసుకోవాలో చాలా మందికి తెలియదు. అంబలి తయారీ విధానం ఇక్కడ చూద్దాం.

***రాగి అంబలి తయారీకి కావలసిన పదార్థాలు**

రాగి పిండి 4 స్పూన్లు
ఉల్లిపాయ తురుము 1 (చిన్నదిగా తరిగినది)
పెరుగు అరకప్పు
నీళ్లు 2 కప్పులు
కొత్తిమీర తురుము 1 స్పూను
ఉప్పు రుచికి సరిపడా

***తయారీ విధానం**

ముందుగా, స్టవ్ మీద ఒక చిన్న గిన్నె పెట్టి, రాగి పిండిని పొడి పిండిలా కొంచెం వేయించాలి. ఈ ప్రక్రియతో అంబలికి ఒక ప్రత్యేకమైన రుచి వస్తుంది.

వేయించిన రాగి పిండిని ఒక గిన్నెలోకి తీసుకొని, అరకప్పు చల్లని నీళ్లు వేసి బాగా కలపాలి. ఉండలు లేకుండా ఒక ముద్దలా చేయాలి.

మరో గిన్నెలో ఒకటిన్నర కప్పు నీళ్లు మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఈ రాగి మిశ్రమాన్ని నెమ్మదిగా వేసుకుంటూ మిక్స్ చేయాలి.


చిన్న మంటపై ఈ మిశ్రమాన్ని నిరంతరం కలుపుతూ ఉడికించాలి. సుమారు 5 నిమిషాల వరకూ ఉడకనివ్వాలి.

జావ మిక్స్ బాగా ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, చల్లారనివ్వాలి.

చల్లారిన తర్వాత పెరుగు వేసి బాగా కలపాలి. అలాగే ఉప్పు కూడా రుచికి తగ్గట్టు చేర్చాలి.

చివరగా తరిగిన ఉల్లిపాయ, కొత్తిమీర కలిపి 5 నిమిషాలు పక్కన ఉంచితే రుచికరమైన రాగి అంబలి రెడీ!

# లెక్కలేనన్ని గంటలు కష్టపడినప్పటికీ ఇలా జరగడం చాలా బాధను కలిగిస్తోంది..



దళపతి విజయ్ ఆఖరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే లీక్ అవ్వడం ఇప్పుడు భారతీయ చిత్ర పరిశ్రమలో పెను సంచలనంగా మారింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన పూజా హెగ్డే, ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేస్తూ, పైరసీని ప్రోత్సహించవద్దని ప్రేక్షకులను కోరారు. మూవీ విడుదలకు ముందే లీక్ అవ్వడం తనను ఎంతగానో కలచివేసిందని పూజా పేర్కొన్నారు. "ఒక సినిమా వెనుక వేలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కష్టం, త్యాగాలు ఉంటాయి. ప్రతిరోజూ మీకు ఒక మంచి అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో మేమంతా పని చేస్తాం. లెక్కలేనన్ని గంటలు కష్టపడినప్పటికీ ఇలా జరగడం చాలా బాధను కలిగిస్తోంది. సినిమా ఇలా అక్రమంగా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడం చూసి షాక్ అయ్యా. ఇది కేవలం వసూళ్ల గురించి కాదు, ఒక కళాకారుడికి దక్కాల్సిన గౌరవం గురించి," అని ఆమె రాసుకొచ్చారు.విజయ్ సర్ ఆఖరి చిత్రాన్ని మనమందరం కలిసి థియేటర్లలో పెద్ద తెరపై సెలబ్రేట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె గుర్తు చేశారు. "మనం సినిమాను సరైన పద్ధతిలోనే చూద్దాం. పైరసీని ప్రోత్సహించకండి. అప్పుడే మూవీ అనే కళ బతుకుతుంది. కొన్నాళ్ళు వేచి ఉండండి, సినిమా సరైన సమయంలో థియేటర్లలోకి వస్తుంది," అని పూజా హెగ్డే ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. కేవలం పూజా హెగ్డే మాత్రమే కాదు, రజనీకాంత్, చిరంజీవి, సూర్య, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోలు కూడా ఈ లీక్‌ను తీవ్రంగా ఖండించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు, చిత్ర నిర్మాణ సంస్థ కూడా ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించింది. సినిమా క్లిప్పులను లేదా పూర్తి చిత్రాన్ని షేర్ చేసే వారిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, ప్రియమణి కీలక పాత్రలో నటించారు. కానీ సెన్సార్ కారణంగా విడుదల వాయిదా పడుతూ వస్తుంది.

# విడుదలైన 15 రోజులకే ఓటీటీలోకి 'యూత్'..



తమిళంలో ఘనవిజయం సాధించి, తెలుగులోనూ మంచి ఆదరణ పొందిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'యూత్' (Youth) ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ (Netflix) ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా... ఈ చిత్రం ఏప్రిల్ 16, 2026 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కెన్ కరుణాస్ ఈ చిత్రంలో కథనాయకుడిగా నటించడంతో పాటు దర్శకత్వం వహించగా.. అనీషా అనిల్ కుమార్, మీనాక్షి దినేష్, ప్రియాన్షీ యాదవ్, సూరజ్ వెంజరమూడు, దేవదర్శిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మార్చి 19న తమిళంలో, మార్చి 27న తెలుగులో థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది ఈ చిత్రం.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక మధ్య తరగతి టీనేజర్ తన స్కూల్, కాలేజ్ రోజుల్లో ప్రేమ కోసం చేసే ప్రయత్నాలు, ఎదుర్కొన్న అవమానాలు మరియు బ్రేకప్స్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక యువకుడు తన జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాల నుండి ఎలా పరిణతి చెందాడు అనే అంశాన్ని దర్శకుడు వినోదాత్మకంగా, భావోద్వేగపూరితంగా తెరకెక్కించారు.

# వెండితెరకు మరో వారసుడు.. జయప్రద తనయుడు సామ్రాట్ గ్రాండ్ ఎంట్రీ!



సినీ పరిశ్రమలో వారసుల ఎంట్రీ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. తాజాగా ఈ జాబితాలోకి సీనియర్ నటి జయప్రద కుమారుడు సామ్రాట్ చేరుతున్నారు. గత కొంతకాలంగా సామ్రాట్ హీరోగా ఎంట్రీ ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. సామ్రాట్‌ను టాలీవుడ్‌కు పరిచయం చేసే బాధ్యతను ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ తీసుకుంది. భారీ బడ్జెట్‌తో, పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం ఇప్పటికే సామ్రాట్ నటనలో, ఫైట్స్, డాన్స్‌లలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం.ఈ భారీ లాంచింగ్ మూవీ కోసం చిత్ర యూనిట్ ప్రస్తుతం ఒక స్టార్ హీరోయిన్ (Top Heroine) కోసం చూస్తోంది. సామ్రాట్ సరసన నటించేందుకు టాలీవుడ్‌లోని ఒక టాప్ హీరోయిన్ అయితేనే సినిమాకు పాన్‌ఇండియా అప్పీల్ వస్తుందని జయప్రద భావిస్తున్నారట. ఈ మేరకు ఇద్దరు ముగ్గురు స్టార్ హీరోయిన్లతో చర్చలు కూడా జరుగుతున్నట్లు ఫిలిం నగర్ టాక్. తన కుమారుడి డెబ్యూ కోసం జయప్రద స్వయంగా కథా చర్చల్లో పాల్గొనడమే కాకుండా, టెక్నికల్ టీం విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. దీంతో సామ్రాట్ తన తల్లికి తగ్గట్టుగా వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలని సినిమా ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బేషరతుగా రణ్‌వీర్ సింగ్ క్షమాపణ

'కాంతార' చిత్రంలో దైవ పాత్రను అవమానించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న తాను పరిష్కృత క్షమాపణ పత్రాన్ని దాఖలు చేస్తానని బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ కర్ణాటక హైకోర్టుకు ప్రమాణపత్రాన్ని సమర్పించారు. రణ్‌వీర్ ఇప్పటికే దాఖలు చేసిన క్షమాపణ లేఖలో పశ్చాత్తాపం లేదని, ఫిర్యాదు చేయడమే తప్పు అన్నట్లు ఉందని అర్జీదారుని తరపు న్యాయవాది వాదించారు. బెంగళూరు హైగ్రౌండ్స్ ఠాణాలో నమోదైన కేసును రద్దు చేయాలని రణ్‌వీర్ దాఖలు చేసిన అర్జీపై జస్టిస్ ఎం.నాగప్రసన్న విచారణ కొనసాగించారు. ఇప్పటికే రణ్‌వీర్ దాఖలు చేసిన ప్రమాణపత్రం, క్షమాపణల పత్రంలోని అంశాలను న్యాయమూర్తి ముందు చదివి వినిపించారు. ఈ నెల 18న మైసూరులోని చాముండేశ్వరి బెట్టకు కూడా రణ్‌వీర్ వస్తున్నారని తెలిపారు.


అర్జీదారుడు, అతని న్యాయవాదితో చర్చించి, వారికి తృప్తి కలిగించే భాషలో పరిష్కృత ప్రమాణ పత్రాన్ని దాఖలు చేస్తామని రణ్‌వీర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేశారు. 'ఘటన జరిగిన రోజు తాను దైవాన్ని, భక్తుల భావనల్ని దెబ్బతీశానని నేను అర్థం చేసుకోలేకపోయాను. నేను ముంబయిలో సింధీ కుటుంబంలో జన్మించి ఉండడంతో అందులోని ఘనతను అర్థం చేసుకోలేకపోయాను. ఈ ప్రమాణపత్రం ద్వారా నేను తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. నేను నిజాయతీగా, బేషరతుగా క్షమాపణలు కోరుతున్నాను. రానున్న రోజుల్లో మైసూరు దేవాలయానికి వచ్చి ప్రార్థన చేసి, నా భక్తిని వ్యక్తం చేస్తాను' అని రణ్‌వీర్ దాఖలు చేసిన ప్రమాణపత్రంలో ఉందని న్యాయవాదులు తెలిపారు.



# అందుకే 'జన నాయగన్' లీక్: కమల్ హాసన్ పోస్ట్

ప్రస్తుతం ఇండస్ట్రీలో 'జననాయగన్' లీక్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై అగ్రహీరోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విడుదల కూడా కాకముందే సినిమా లీక్ కావడంతో అటు దర్శకనిర్మాతలు కూడా షాక్ అయ్యారు. వెంటనే పైరసీని ఆన్‌లైన్ నుంచి తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లీక్ అయిన సన్నివేశాలను షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీలోని ప్రముఖులు దీనిపై వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. సినిమా దురదృష్టవశాత్తూ లీక్ కావడం తననెంతో ఆందోళనకు గురి చేసిందని చిరంజీవి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో కమల్‌హాసన్ పోస్ట్ వైరల్‌గా మారింది. సెన్సార్ జాప్యం వల్లే సినిమా లీక్ అయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

''జననాయగన్ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగిన విషయం కాదు. ఇది వ్యవస్థ వైఫల్య ఫలితం. దీని పనులు సకాలంలో జరిగిఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్‌బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం పైరసీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపై, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కృషిని ప్రమాదంలో పడేస్తుంది. అలాగే మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు? విడుదల విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు విచారణ వేగవంతం చేయాలి. గతంలో మీరు నాకు అండగా నిలిచినట్లే, నిజమైన సినిమా ప్రేమికులు ఇప్పుడు కూడా ఏకమవ్వండి. ఈ చిత్రాన్ని థియేటర్లలోనే చూద్దాం. దానికి సహకరించండి'' అని కమల్ హాసన్ అన్నారు. ''సినిమా లీక్ అయిందని తెలిసి షాక్ అయ్యాను. చాలా బాధగా ఉంది. దీనికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి'' అని రజనీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు.





# ఆ బాధ నేనూ అనుభవించా

సినిమా లీక్ అయితే ఎంత బాధగా ఉంటుందో తనకు తెలుసని విజయ్ దేవరకొండ ఆవేదన వ్యక్తంచేశారు. కెరీర్ ప్రారంభంలో తాను కూడా ఆ బాధను అనుభవించినట్లు చెప్పారు. కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే సోషల్ మీడియాలో లీక్ అయిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు ప్రముఖులు ఆందోళనతో వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విజయ్ దేవరకొండ ఈ లీక్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

''ఇలాంటివి జరిగినప్పుడు కలిగే బాధ వర్ణణాతీతం. వ్యక్తిగతంగా నేను కూడా అనుభవించా. మనల్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అనిపిస్తుంది. ఆశ కోల్పోతాం. నేను నా గురించి మాత్రమే చెప్పట్లేదు.. అందరి తరపున మాట్లాడుతున్నా. సినిమా అనేది ఎంతోమంది కలలు కన్న ప్రపంచం. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. దీని వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించాలి. అలా జరగకపోతే, అది వ్యవస్థాగత వైఫల్యాన్ని ప్రతిబింబిస్తుంది. మనుషులు కొంచెం కూడా మనసు లేకుండా ఎలా ఉంటారో అర్థంకావడం లేదు. కొందరు ఏమాత్రం ఆలోచించకుండా పక్కవారికి హాని చేయడానికి ఎంతకైనా దిగజారుతారని ఈ లీక్ మనకు గుర్తుచేస్తోంది. 'జననాయగన్' చిత్రబృందానికి మద్దతు తెలుపుతున్నా'' అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

**ఆమోదయోగ్యం కాదు..**

'జననాయగన్' లీక్ ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వరుణ్ తేజ్ అన్నారు. విడుదల కాని కంటెంట్‌ను లీక్ చేయడం వినోదం కాదని, అది దొంగతనంతో సమానమన్నారు. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. కంటెంట్‌ను షేర్ చేయొద్దని నెటిజన్‌లకు విజ్ఞప్తి చేశారు.

# ఓటీటీలోకి 'ఉస్తాద్ భగత్ సింగ్'..

పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీని స్ట్రీమింగ్‌కు సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు.

కథేంటంటే..: నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగు పెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు? అన్నది చిత్ర కథ.



# ది ప్యారడైజ్ నుంచి అదిరిపోయే సర్‌ప్రైజ్..


నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో అందరికీ తెలిసిందే. 'దసరా' వంటి ఊర మాస్ హిట్టు తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో, నాని ఈసారి ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్లస్ అయ్యింది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాలో నాని సరసన ఎవరు నటిస్తున్నారు అనే విషయంపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. మలయాళ ముద్దుగుమ్మ కయ్యదు లోహర్ ఈ ప్రాజెక్టులో ఉందని వార్తలు వచ్చినప్పటికీ, చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో అభిమానులు అయోమయంలో పడిపోయారు. ఈక్రమంలో.. తాజాగా నాని ఈ సస్పెన్స్‌కు తెరదించుతూ ఫ్యాన్స్‌కు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు.ఏప్రిల్ 11కయ్యదు లోహర్ పుట్టినరోజు.. సందర్భంగా నాని ఆమెకు విషెస్ తెలుపుతూ సినిమాలో ఆమె చేస్తున్న పాత్రను పరిచయం చేశారు. ఈ చిత్రంలో కయ్యదు సుబ్బలక్ష్మి అనే పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడిస్తూ ఆమెకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక విడుదలైన పోస్టర్‌లో కయ్యదు లోహర్ పక్కా పల్లెటూరి అమ్మాయిలా కనిపిస్తోంది. తెల్లటి షర్ట్, స్కై బ్లూ కలర్ లంగా ధరించి సైకిల్‌పై వెళ్తూ.. కనిపించి అందరిలో క్యూరియాసిటీని పెంచుతోంది. ముఖ్యంగా ఆ సైకిల్‌కు ఉన్న ఒక బ్యాగ్ చూస్తుంటే, కథలో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉండబోతోందని అర్థమవుతోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ ఇంటెన్స్ డ్రామా ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో విడుదల కానుంది. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో మోహన్ బాబు కూడా కీలక పాత్రలో కనిపించనుండటం విశేషం.



# మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే లకు భారత రత్న ఇవ్వాలి.

- కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస రావు డిమాండ్.

**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 11:**



దేశంలో మొట్టమొదటిగా సామాజిక న్యాయం కోసం, మహిళలు కోసం ఉద్యమాలు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయ్ పూలే లకు భారత రత్న ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీ కి కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. దేశంలో బిసి వర్గాలకు చెందిన మోడీ ప్రధాని గా ఉండడం దేశానికే గర్వకారణం అని, రాష్ట్రం లో 200 వ జ్యోతి రావు జయంతి వేడుకలు తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన వేడుకల్లో సిఎం చంద్ర బాబు నాయుడు హాజరు కాకపోవడం సరి కాదన్నారు. అందరికీ ఆదర్శం జ్యోతి రావు అని, కొందరికి మాత్రమే నాయకులు కాదు అని శ్రీనివాస రావు పేర్కొన్నారు.

# ఈసారి చిలకపచ్చ రంగుతో ఇందిరమ్మ చీరల పంపిణీ

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11, 2026:**



తెలంగాణలో ఉచిత చీరల పంపిణీ పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈసారి చిలకపచ్చ రంగుతో,ఎరుపు జరీ డిజైన్‌తో కొత్త చీరలను మహిళలకు అందించనున్నారు.కోటి చీరల తయారీకి టెస్కోకు రూ.450 కోట్ల ఆర్డర్ ఇచ్చారు.గతంలో నీలం రంగు చీరలు ఇవ్వగా,ఈసారి కొత్త రంగును ఎంపిక చేశారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల వారికి ఒకేసారి పంపిణీ చేయనున్నారు.అక్టోబర్ నాటికి తయారీ పూర్తి చేసి,నవంబర్ 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎక్సైజ్ శాఖలో ఆంధ్ర అధికారి హరి కిరణ్ అరాచకం

- ఇడియట్.. పండవెట్టి తొక్కుతా అంటూ బూతులు
- నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా
- శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి హరి కిరణ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 11:**





ఎక్సైజ్ శాఖలో ఆంధ్ర అధికారి హరి కిరణ్ అరాచకం ఇడియట్.. పండవెట్టి తొక్కుతా అంటూ బూతులు నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఐఏఎస్ చేవూరి హరి కిరణ్ ఇష్టానుసారంగా మాట్లాడాడని సోమిరెడ్డి ఆవేదన శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి హరి కిరణ్పట్టుబట్టి మరీ హరి కిరణ్‌ను తెలంగాణకు కేటాయించాలని కేంద్రానికి లెటర్ రాసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరి కిరణ్ మాటలతో మనస్థాపానికి గురై, ఆరోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోమిరెడ్డి బదిలీలలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్ హరి కిరణ్‌కు విజ్ఞప్తి చేసిన డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి
దీంతో తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడిన మాటలు మానసికంగా బాధ కలిగించాయంటూ లేఖలో ఆవేదన వ్యక్తం చేసిన సోమిరెడ్డి ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చేయలేనంటూ రాజీనామా చేస్తూ ప్రభుత్వానికి రాజీనామా లేఖ రాసిన సోమిరెడ్డి కమిషనర్ సీనియర్ ఐఏఎస్ అధికారి చేవూరి హరి కిరణ్‌పై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్

# పోలీస్ శాఖలో 1.40 కోట్ల జీతాలు కుంభకోణం!

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 11:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దొంగలు పడ్డారు. ఏకంగా రూ"1.40 కోట్ల జీతం స్కాం జరిగినట్లు ఉన్నంత అధికారులు గుర్తించారు.
మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు.
సుమారు రూ. 1,40, 18,308/ మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచా రణలో తేలింది. గతంలో పేసెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి, మరణిం చిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఐఎఫ్, ఎమ్ఐఎస్, ఎంప్లాయీ ఐడీలను దుర్వినియోగం చేసి ఇఫమిస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చాడు. ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందినట్లు వెల్లడైంది. అ క్ర మం గా పొందిన నిధుల తో వ్యక్తిగత రుణాలు తీసుకోవడంతో పాటు నగదును వ్యక్తిగత అవసరాలకు వినియోగించి నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేర కు బాధ్యుడైన పోలీసు ఉద్యోగిపై కరీంనగర్ Iటౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆలం గౌష్, మాట్లాడుతూ..ఈ కుంభ కోణంలో మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా? అనే అంశంపై అంతర్గత విచారణ కొనసాగుతోంద ని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మని అయన తెలిపారు.




# 20 తేదీన కెసిఆర్ బహిరంగ సభకు సభ స్థలిని పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల, జీవన్ రెడ్డి, రమణ

**జగిత్యాల వెలుతురు ఏప్రిల్ 11:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి బహిరంగ సభకు సంబంధించి మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటిని కూడా నెరవేర్చలేదన్నారు. జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు.
జీవన్ రెడ్డి గారి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. జగిత్యాల సభను భారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు, ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, లక్ష మందితో సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా, మాజీ DCMS చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి

- మంగళగూడెంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఖమ్మం రూరల్ వెలుతురు ఏప్రిల్ 11:**



పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

**వరద కష్టాలకు చెక్..**

మంగళగూడెం గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో కొత్తూరు నుండి కాచిరాజుగూడెం వరకు చేపట్టనున్న రోడ్డు మరియు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పర్యటనలో ఈ ప్రాంతంలో వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని, ఆనాడు ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకోవడం సంతృప్తిని ఇస్తోందని అన్నారు. కల్వర్టు పనులను నాణ్యతతో, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**మండలాభివృద్ధికి రూ.64.92 కోట్లు**

గడిచిన 27 నెలల కాలంలో ఖమ్మం రూరల్ మండలానికి రూ.64.92 కోట్ల అభివృద్ధి నిధులు వెచ్చించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించామని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాలపై భరోసా**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశ మంజూరైందని, త్వరలోనే రెండో దశ ఇళ్లను కూడా అందిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సంక్షేమం నుంచి వెనక్కి తగ్గేదే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకం:ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వెలుతురు ఏప్రిల్ 11:**

మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న పూలే విగ్రహానికి ఏమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమోఘమని అన్నారు. మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింలు, డా.శ్రీహరి ,కౌన్సిలర్ లు లాడే మల్లేశం మనీలా, నవీన్, జలేందర్, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రవణ్ రెడ్డి, అజీమ్, చింటూ,దిలీప్, ప్రదీప్, అఖిల్ ఉన్నారు.

# సంతానం, సంపాదన కాదు సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే

- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే, ఆయన ఆదర్శాలను అందరూ పాటించాలి
- కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 11:**

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బిసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.
కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషిని ఈ సమాజం మరువదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు



# ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

- జిల్లా పోలీస్ శాఖ కీలక నిర్ణయం.
- బాధితులకు భరోసా కల్పించే చర్యలు.
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.

**వికారాబాద్, వెలుతురు ఏప్రిల్ 11:**

ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు.
ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.
మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు.
ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది, ఆలస్యం తగ్గుతుంది, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది.
ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని ఎస్పీ ఇట్టి సందర్భంగా తెలిపారు.




## సామాజిక న్యాయం కోసం జీవితాంతం

# పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం, వెలుతురు ఏప్రిల్ 11:**



సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేడు మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు.
ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు.
వెనుకబడిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి వర్గానికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సైంటిఫిక్ గా ప్రూవ్ చేసి పూర్తి చిత్త శుద్ధితో ప్రయత్నించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని, బీసీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com